నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
సోమవారం | 06 జనవరి 2025 | www.navatelangana.com

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-జోగిపేట

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అందోల్ 1987 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి తమ గురువులను శాలువాకు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం, విద్యార్థులందరూ ఒకరినొకరు పలకరించుకుంటూ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.. ఈ కార్యక్రమంలో అపూర్వ-87 సభ్యులు రాజశేఖర్ జులకర్ణి, మధుసూదన్, జియావుద్దీన్, చాంద్ పాషా, రంగయ్య, మాణయ్య మురళీధర్ గౌడ్, అనూరాధ, వేణుమాధవి, జానకి, సుమతి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి



సంగారెడ్డి-సంగారెడ్డి

సంగారెడ్డిలో జరిగే సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. సంగారెడ్డిలో సీపీఐ(ఎం) మెగా విరాళాల సేకరణ కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. జిల్లాలో నిరంతరం ప్రజా సమస్యల పై పోరాటం చేసే ఉద్యమాల రథ సారథి సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. మహాసభల ప్రచారంలో ప్రజల్లో మంచి స్పందన వస్తోందన్నారు. ఈ మహాసభకు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, రాష్ట్ర నాయకులు హాజరు కానున్నారన్నారు. జనవరి 25న జరిగే బహిరంగ సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో సీపీఎం నాయకులు అశోక్,మహేష్, విఠల్, మల్లారెడ్డి, కొత్తపల్లి మహేష్, దత్తు, బాల్రాజ్, చంద్రయ్య, రమేష్, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చలి..పులి

ఒక్కసారిగా పడిపోయిన ఉష్ణోగ్రతలు



- విశ్వరూపం దాల్చుతున్నా చలి
- అమాంతం పడిపోయిన ఉష్ణోగ్రతలు
- గతనెలలో కాస్త ఉపశమనం..
- మళ్లీ ఒక్కసారిగా పెరిగిన చలితీవ్రత
- రోగులు జర జాగ్రత సుమా.. వైద్యుల సూచనలు

నవతెలంగాణ-జహీరాబాద్

చలి పులై జహీరాబాద్ పరిధిలోని ప్రజలను గజగజలాడిస్తోంది. ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుండి చలికి ప్రజలు వణికిపోతున్నారు. గజగజగా వణికించే చల్లని వాతవరణం నెలకొనడంతో జహీరాబాద్ ప్రాంత ప్రజలు వెచ్చదనం కోసం పరుగులు తీస్తున్నారు. చలికి వేళ్లు వంకరపో తున్నాయి, నీళ్లు ముట్టుకుంటే కరుస్తున్నాయి. జహీరాబాద్ డివిజన్ పరిధిలోని రాయికోడ్, ఝరాసంగం, జహీరాబాద్, న్యాల్‌కల్, మొగుడంపల్లి, కోహీర్ మండలాల వాసులు ద్విచక్రవాహనాలపై ప్రయాణానికి జంకుతున్నారు. అలాగే పాదాచారులు, వాకింగ్‌దారులు వణికిపోతున్నారు. 9.2 డిగ్రీలకు ఉష్ణోగ్రత తగ్గడంతో చలివేగవంతంగా ముందుకు సాగుతుంది. దీంతో పట్టణంలోని శరీరానికి వెచ్చదనం ఇచ్చే దుస్తులకు గిరాకీలు పెరిగిపోయాయి. పట్టణంలో ప్రధాన కూడలీల వద్ద చెత్తచెదారాలతో చలి మంటలు కాస్తున్నారు. ఎముకల్ని కొరికే చలిగాలులు అందరిని వంకర్లు పోయేలా చేస్తుంది. క్షణానికో తీరుగా మారిపోయే వాతవరణం కొత్త రోగాలను మోసుకొస్తుంది. సరికొత్త అనారోగ్యా సమస్యలను సృష్టిస్తోంది. పొత్తిళ్లలో శిశువు నుంచి పెద్దల వరకూ, పొట్ట కూటి కోసం పాటుపడే నిత్య శ్రమజీవి నుంచి శ్రీవంతుని వరకూ అందరూ చలి పులి బాధితులే. ఇక శ్వాస సంబంధ ఇబ్బందులు ఉన్న వారి పరిస్థితి చెప్పనక్కర్లేదు. ఈ నేపథ్యంలో చలి బారి నుంచి రక్షణ విషయమై వైద్యులు డా.కె.శివ బాబు, మహిళా వైద్య నిపురాలు డా.ఏ.విజయలక్ష్మీలు పలు సూచనలు చేస్తున్నారు.

> కోడి కూయడం మరిచిపోయింది. వాడను కాపలా కాయాల్సిన గ్రామ సింహాలు ముడిచిపెట్టుకుని పడుకున్నాయి. తెల్లవారుఝామునే గ్రామాల్లో వినిపించాల్సిన సవ్వడులు చెవులకు సోకడం లేదు. బారెడు పొద్దెక్కిన సూరీడు మబ్బుల దుప్పట్లు ముసుగేసుకుని బద్ధకంగా తొంగిచూస్తున్నాడు. తప్పనిసరిగా బయటకు వెళ్లాల్సివచ్చిన వారు మాత్రం అయిష్టంగానే బయలుదేరుతున్నారు. ఇదే పరిస్థితి అన్ని చోట్లా కనిపిస్తుంది. వీటన్నింటికి కారణం ఒకటే చలి పులి. గత నెలలో తుఫాన్‌ల కారణంగా చలి కొంతమేర తగ్గింది. కానీ జనవరి నెలలో మళ్లీ ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు పడిపోయాయి.

చర్మ సంరక్షణ..

శీతాకాలంలో చలికి త్వరగా ప్రభావితమయ్యేది చర్మం. ఎంతటి ఆరోగ్యవంతులైనా ఇబ్బందులు తప్పవు. సౌందర్య క్రీములు, సబ్బులే కాకుండా పోషకాహారం తీసుకోవడం ప్రధానం. మంచినీరు బాగా తాగాలి. పండ్లు కూరగాయాలు రోజు తీసుకోవడం వల్ల శరీరంలో నీరు శాతం తగ్గకుండా ఉంటుంది. స్నానానికి ముందు కొబ్బరి నూనె రాసుకుంటే చర్మం పొడి బారడం తగ్గుతుంది. రోజ్, ఆలివ్ ఆయిల్‌తో మర్దన చేస్తే మృదువుగా ఉంటుంది. గోరువెచ్చని నీటితో స్నానం చేయాలి. పెదవులకు రక్షణగా పెట్రోలియం జెల్లి, లిప్‌బామ్‌లు పూసుకోవాలి. పగిలిన పెదాలకు వెన్ను రాయడం మేలు. కొన్ని నూనె చుక్కలను నీళ్లలో వేసి కాళ్లు చేతులు శుభ్రం చేసుకోవడం మంచిది.

గర్భిణీ మహిళలు..

హార్మోన్‌లో వచ్చే తేడాల కారణంగా సీజనల్ డిప్రెషన్‌కు గురికాకుండా ఉండేందుకు ఇష్టమైన పనులలో నిమగ్నమవడంతో పాటు స్వల్ప వ్యాయమం లేదా సంగీతం, పుస్తక పఠనం, పత్రికలు చదవడం, మెడిటేషన్ చేయాలి. ముదురు రంగు దుస్తులు ధరించాలి. ఉన్నితో తయారు చేసిన పెద్ద సైజు పైతాబులు ధరించాలి.

బయటకు వెళ్లాలంటే...

ఉదయం, సాయంత్రం మంచు ఎక్కువగా ఉంటే బయటకు రాకపోవడం ఉత్తమం. అత్యవసరమనుకుంటే స్వెట్టర్లు, మంకీక్యాప్ ధరించి వెళ్లాలి. పొగమంచు ఉన్నప్పుడు వాహనాలపై మెల్లగా వెళ్లాలి. చిన్నపిల్లలకు మంకిక్యాప్, కాళ్లకు సాక్స్, స్వెట్టర్లు వేయాలి. గోరువెచ్చని నీళ్లతో స్నానం చేయాలి.పొలాలకు వెళ్లేవారు అన్ని రక్షణ చర్యలు చేపడితే మేలు. వాకింగ్‌కు వెళ్లేవారు ఇంట్లో యోగా చేసుకో వడమే మేలు.

పాదాలు పగిలితే...

పాదాలు పగిలితే.. రోజూ పడుకునే ముందు ఉప్పు కలిపిన గోరు వెచ్చని నీటిలో గానీ, సాధారణ గోరు వెచ్చని నీటిలో గానీ పాదాలను 5 నుంచి 10 నిమిషాలు ఉంచాలి. తర్వాతా సబ్బు నీళ్లతో కడిగి, పొడి బట్టతో తుడిచి, మాయిశ్చరైజర్లు రాయాలి. విటమిన్ ఇ క్రిమ్స్ రాయడం మంచిది. కొందరు పగిలిన పాదాలను పదే పదే నీళ్లలో కడుగుతుంటారు. ఇలా చేయడం వల్ల పగుళ్లలో ఫంగస్ వచ్చే ప్రమాదం ఉంది. పగుళ్లకు పసుపు, నిమ్మరసం వంటివి పూయొద్దు, మధుమేహ రోగులు కాలివేళ్ల మధ్య పగుళ్లు వస్తే తగిన జాగ్రత్తలు పాటించాలి. ఎప్పటికప్పుడు గోరు వెచ్చని నీటితో శుభ్రం చేసి జెల్లీ రాయాలి.

హృద్రోగులకు...

గుండె సంబంధిత వ్యాధులతో బాధపడే వారు చలికాలంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. వీలైనంత వరకు చలిలో తిరగకుండా ఉండడం మంచిది. చలిలో గుండెపోటు, ఛాతీనొప్పులు వచ్చే సూచనలు ఉన్నాయంటున్నారు గుండె వైద్య నిపుణులు. హృద్రోగంతో బాధ పడేవారు సమయానికి మందులు వేసుకోవాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. చలికి సైనస్ లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. వీలైనంతా వరకు సూర్యుడు కాస్త వెలుగులోకి వచ్చిన తర్వాతే జాగింగ్, వ్యాయమం చేయడం మంచిది. సాయంత్రం వేళల్లో మరీ మంచిది. ఉదయాన ఇంట్లోనే యోగా చేయడం మేలు. రాత్రి పూట ప్రయాణించాల్సి వస్తే స్వెట్టర్లు, జర్కిన్లు, మంకీక్యాప్ తప్పని సరిగా ధరించాలి.

అస్తమా రోగులకు..

అస్తమా బాధితులు చలిగాలుల్లో తిరగరాదు. చల్లని పానీయాలు, ఐస్‌క్రీమ్‌లు, చాక్లెట్‌లకు దూరంగా ఉండాలి. వేడి ఆహర పదార్థాలే మేలు. ఉన్ని దుస్తులు శరీరమంతా ధరించాలి.మంకీక్యాప్, స్కార్ఫ్‌తో రక్షణ పొందవచ్చు. గదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలి, గదిలో హీటర్ వాడాలి. మందంగా ఉన్న దుప్పట్లను ఉపయోగించాలి, వాతవరణంలో మార్పు వస్తే మలేరియా, టైఫాయిడ్ విజృంభించే అవకాశం ఉంది, దగ్గు జలుబు పట్టి పీడిస్తుంది. దగ్గుజలుబు నుంచి ఉపశమనం కోసం ఇంట్లో నిటిని వేడి చేసి వైద్యుల సుచనల మేరకు జండుబామ్ లాంటివి వేసి స్టిమ్ తీసుకోవాలన్నారు.

భలే గిరాకీ..

చలి పెరిగిపోవడంతో స్వెట్టర్లు, మంకీక్యాప్‌లు బాగా అమ్ముడవుతున్నాయని వ్యాపారులు తెలిపారు. మంకీక్యాప్ ఒకటికి రూ.100-160, స్వెట్టర్లు ఒకటికి రూ.450-1250, చైనా పట్టి (చెవులకు ధరించేది) ఒకటికి రూ. 50-150 బ్లౌజ్ రూ.145- 265, హెడ్‌క్యాప్ రూ.150 వరకు ధరలు పలుకుతున్నాయని తెలిపారు.

కమ్యూనిస్టులు లేకపోతే దేశానికి భవిష్యత్ లేదు



నవతెలంగాణ-రామచంద్రాపురం

కమ్యూనిస్టులు లేకపోతే దేశానికి భవిష్యత్ లేదు అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజయ్య అన్నారు. పార్టీ రాష్ట్ర మహాసభల సందర్భంగా రామచంద్రాపురం జాతీయ రహదారిపై ఆదివారం 2కే రన్ నిర్వహించారు. పటాన్చెరులో ప్రారంభమైన ఈ రన్.. రామచంద్రాపురం రైల్వే గేటు బస్టాండ్ మీదుగా సంగీత థియేటర్ వరకు సాగింది. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ.. దేశా నికి కమ్యూనిస్టుల అవసరం ఎంతైనా ఉందన్నారు. కమ్యూనిస్టు లేకపోతే దేశానికి భవిష్యత్తు లేదని.. ప్రజా సమస్యల పరిష్కారం కావన్నారు. కమ్యూనిస్టు వైపు ప్రపంచంలోని అనేక దేశాల ప్రజలు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు పాండురంగారెడ్డి, వాజేద్ అలీ, నాగేశ్వరరావు, ఎం శ్రీనివాసు, నరసింహారెడ్డి, రాజు, నాగ ప్రసాద్, జిలాని, వీరస్వామి, మనీ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లాలో గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు ఐదు నెలల నుండి రాకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే బకాయి వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాన్ని అద్దంలా తయారు చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు రెగ్యులర్‌గా ఎందుకు చెల్లించడం లేదన్నారు. గత సమ్మె సందర్భంగా అధికారంలోకి వస్తే వేతనాలు పెంచుతామని ఇతర సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పిన కాంగ్రెస్ నాయకులు.. అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న వేతనాల ఊసే ఎత్తడం లేదన్నారు. ప్రతినెల 1వ తేదీన వేతనాలు చెల్లిస్తామని సంబంధిత మంత్రి చెబుతున్నా.. అతీగతీ లేదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు రూ.26000 ఇవ్వాలని, మల్టీపర్పస్ రద్దు చేయాలని, పది లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. బకాయి వేతనాలు చెల్లించకుంటే కలెక్టర్ ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరించారు.



ప్రమాదవశాత్తు గడ్డి వాము దగ్ధం

నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల గ్రామానికి చెందిన జిన్న కనకయ్య గడ్డివాము ఆదివారం ప్రమాదవశాత్తు పూర్తిగా దగ్ధమైంది. స్థానికుల ద్వారా విషయం తెల్సుకున్న సీజీఆర్ ట్రస్ట్ చైర్మెన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అనంతరం హుటాహుటిన ఘటన స్థలాన్ని పరిశీలించారు. బాధిత రైతు కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పిస్తూ తన వంతు ఆర్థిక సాయంగా రూ.10 వేలు అందజేశారు. ట్రస్టు సభ్యులు, రైతులు తదితరులున్నారు.



ఎమార్పీఎస్ నూతన మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కోహిర్

మందకృష్ణ మాదిగ ఆదేశాలతో జిల్లా ఇంచార్జి కోళ్ళ శివమాదిగ సమన్వయంతో కోహిర్ మండల నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. కోహిర్ మండల అధ్యక్షులుగా బాపన్ పల్లి రవికుమార్, ఉపాధ్యక్షులుగా రాజు, దయానంద్, మద్రి రాజు.ప్రధాన కార్యదర్శి రాజేందర్, కార్యదర్శులుగా నవీన్ కుమార్, , ప్రచార కార్యదర్శులుగా పవన్, రమేష్, నరేష్, నితిన్,కమిటీ సభ్యులుగా సుదీష్ కుమార్,సునీల్ కుమార్, సందీప్,అవినాష్,రాజు,చిన్న, శ్రీకాంత్, చింటు, యోహాన్, నర్సింములు, ప్రేమ్ రాజ్, నితీష్, మహేందర్, చిరంజీవి, రాహుల్, అబ్రహం, కే నర్సింములు, సురేష్,ధనరాజ్, తుల్జరామ్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు అబ్రహం మాదిగ మాట్లాడుతూ.. ఐక్యతతో ఉంటేనే శత్రువుల ఎత్తుగడలు గుర్తించగలమని. హక్కులను సాధించగలమన్నారు. 58 కులాలుగా ఉండగా కేవలం పిడికెడు మంది మాత్రమే ఈ రిజర్వేషన్లను అనుభవిస్తున్నారన్నారు. అందరికి సమన్యాయం జరగాలనే ఈ పోరాటం అని.. అందులో అందరి భాగస్వామ్యం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా ఉపాధ్యక్షులు జైరాజ్ మాదిగ, జిల్లా సహాయ కార్యదర్శి పద్మారావు, బీఆర్ఎస్ యువ నాయకులు సునీల్ కుమార్‌లు పాల తదితరులు పాల్గొన్నారు

పురుగుల మందు తాగి ప్రేమజంట ఆత్మహత్యాయత్నం

-చికిత్స పొందుతూ యువకుడి మృతి

నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

ప్రేమ విషయంలో ఏర్పడ్డ మనస్పర్ధలతో కారణంగా గత నెల 22వ తేదీన పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డ ప్రేమ జంటలో చికిత్స పొందుతూ నారాయణరావుపేట మండలం జక్కాపూర్ గ్రామానికి చెందిన రామంచ సాగర్ (22) మృతి చెందినట్టు సిద్ధిపేట రూరల్ ఎస్సై అపూర్వ రెడ్డి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ప్రకారం.. సాగర్ తాను ప్రేమించే అమ్మాయి లిఖితతో కలిసి గత నెల 22న సిద్ధిపేట రూరల్ మండల పరిధిలోని పెద్దలింగారెడ్డిపల్లి గ్రామ శివారులో పురుగుల మందు తాగి, అనంతరం బంధువులకు తాము పురుగుల మందు తాగినట్లుగా ఫోన్ చేసి.. సిద్ధిపేట ప్రభుత్వ హాస్పిటల్ లో జాయిన్ అయ్యారు. అనంతరం వైద్యుల సూచన మేరకు హైదరాబాద్‌కు చికిత్స కోసం వెళ్లిన వారిలో లిఖిత ఆరోగ్యం మెరుగుపడి ఇంటికి చేరుకోగా, సాగర్ పరిస్థితి విషమించి ఆదివారం మరణించినట్టు తెలిపారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కీళ్ల నొప్పులు భరించలేక మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ-కంది

కీళ్ల నొప్పులు భరించలేక ఓ మహిళ నిద్రమాత్రలు వేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా ఇంద్రకరణ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓడీఎఫ్ కాలనీలో జరిగింది. ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఓడీఎఫ్ కాలనీలో నివసిస్తున్న హెూంగార్డు కట్ట క్రిష్ణ భార్య ఎల్లమ్మ కొన్నేండ్లుగా కీళ్ల నొప్పులతో బాధపడుతున్నది. నొప్పులు భరించలేక శనివారం మధ్యాహ్నం నిద్రమాత్రలు వేసుకుని ఆత్మహత్య చేసుకున్నది. వెంటనే అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్టు డాక్టర్ నిర్ధారించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

అందుబాటులో ఉంటూ.. అభివృద్ధి చేస్తా

- రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- హుస్నాబాద్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ..ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.18 కోట్లతో హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు కట్ట సుందరీకరణ , 6వ వార్డులో రూ.50 లక్షలతో సీసీ రోడ్లు మురుగు కాలువలు నిర్మాణానికి శంకుస్థాపన, రూ.45 లక్షలతో అయ్యప్ప నగర్‌లో యాదవ కమ్యూనిటీ భవనం, రూ.45 లక్షలతో మేడలయ్య వద్ద రజక భవనం కుట్టు యంత్ర శిక్షణ కోసం శంఖు స్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రాంతానికి తలమానికమైన ఎల్లమ్మ చెరువు అభివృద్ధి చేస్తానన్నారు. భవిష్యత్‌లో ఇతర ప్రాంతాల నుంచి ప్రజలు ఇక్కడికి వచ్చేలా ఎల్లమ్మ చేరవు అభివృద్ధి చేసుకుంటున్నమని, పక్కనే ఉన్న గౌరవెల్లి ప్రాజెక్టు చుట్టూ కొండలు ఎంతో అభివృద్ధి చేసుకుందమన్నారు. పట్టణంలో అంబేద్కర్ , గాంధీ ,అనబేరి ప్రభాకర్ ,కొండా లక్షణ బాపూజీ విగ్రహాలను ఏర్పాటు చేసి జంక్షన్ లకు రూ.50 లక్షల చొప్పున రూ.2 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఎల్లమ్మ చెరువు నుంచి పందిల్ల వరకు రూ.3 కోట్లతో రోడ్డు నిర్మాణం చేస్తామన్నారు. రూ.17 కోట్లతో అరెపల్లి దగ్గర బతుకమ్మ ఘాట్ , పల్లె చెరువు, కొత్త చెరువు సుందరీకరణ, పట్టణంలో మరింత అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బంది ఉన్న రైతుల సంక్షేమానికి రైతు భరోసా కింద గతంలో ఉన్న రూ.10 వేలను ఇప్పుడు రూ.12 వేలకు పెంచుతూ కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. భూమి లేని రైతు కుటుంబానికి సంవత్సరానికి 12 వేల చొప్పున వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ కానుక అందిస్తామన్నారు. గత 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూములు లేవన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో 26 జనవరి నుంచి నూతన రేషన్ కార్డులు పంపిణీ ప్రారంభం అవుతుందన్నారు. సమర్థవంతంగా ప్రభుత్వాన్ని నడపడంలో కాంగ్రెస్ కి అనుభవం ఉందన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుచాలని ప్రజా ప్రభుత్వం ఆకాంక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, సిద్ధిపేట గ్రంథాలయ సంస్థ చైర్మెన్ లింగమూర్తి, సింగిల్ విండో చైర్మెన్ శివయ్య, మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజిత వెంకన్న, మార్కెట్ చైర్మెన్ కంది తిరుపతిరెడ్డి, వైస్ చైర్మెన్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బంక చందు, వైస్ చైర్మెన్ అనిత, మున్సిపల్ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పట్టించుకోని పాలక పార్టీలు..

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు
- రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-జహీరాబాద్

దేశంలో, రాష్ట్రంలో పాలక పార్టీలు ప్రజా సమస్యలను పట్టించు కోకుండా పెద్దఎత్తున ఇబ్బందులకు గురి చేస్తున్నాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. జహీరాబాద్ శ్రామిక్ భవన్‌లో 'ప్రస్తుత రాజకీయ పరిస్థితులు.. సీపీఐ(ఎం) పాత్ర' అనే అంశంపై ఆదివారం సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌లో చుక్క రాములు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. దేశంలో ప్రజలు, కార్మికులు, రైతులు, వివిధ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కేవలం సీపీఐ(ఎం) మాత్రమే శక్తివంచన లేకుండా పోరాడుతున్నదన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీలు, పాలక పార్టీలు పూర్తిగా ప్రజా సమస్యలను విస్మరించాయన్నారు. పెట్టుబడుదారులు, కార్పొరేట్లు ఇచ్చే నిధులకు దాసోహమై వారికి అనుకూలంగా నిర్ణయాలు చేస్తున్నాయ న్నారు. కోట్లాదిమంది కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్‌లను, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకురావడానికి ప్రయత్నిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై పోరాడాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని, ప్రజా సమస్యలపై చర్చించాల్సిన పార్టీలు కేవలం రాజకీయాలను మాత్రమే చేస్తున్నాయ న్నారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ సీపీఐ(ఎం) మాత్రమే ప్రజలు, కార్మికులు, వివిధ వర్గాల ప్రజల సమస్యలపై నికరంగా పోరాడుతున్నదన్నారు. ఈనెల 25 నుంచి 28వరకు సంగారెడ్డిలో జరిగే సీపీఐ(ఎం)4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జహీరాబాద్ ఏరియా కమిటీ కార్యదర్శి రాంచందర్, కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్, నర్సయ్య, చంద్రన్న, దశరథ్, వీరయ్య గౌడ్, కౌడి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విధానాలతో నష్టాల్లోకి విద్యుత్ సంస్థలు

- ఈఈఐఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి సుదీప్ దత్
- విద్యుత్ రంగాన్ని ప్రయివేటుపరం చేస్తే మెరుపు సమ్మె
- టీజీయూఈఈయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవర్ధన్



నవతెలంగాణ-సిద్ధిపేట

ప్రభుత్వ విధానాలతో విద్యుత్ సంస్థలు నష్టంలోకి పోతున్నాయని, వాటిని సాకుగా చూపి విద్యుత్ రంగాన్ని ప్రయివేటు పరం చేయడానికి మోడీ సర్కార్ ప్రయత్నాలు చేస్తుందని ఈఈఐఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి సుదీప్ దత్ ఆరోపించారు. టీజీయూఈఈయూ రాష్ట్ర నాలుగో మహాసభల రెండోరోజు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈశ్వర్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సుదీప్ దత్ మాట్లాడుతూ చండిఘర్, రాజస్థాన్‌లో విద్యుత్ సంస్థలను ప్రయివేటీకరణ చేయడానికి కేంద్రం ప్రయత్నించగా, వాటిని వ్యతిరేకిస్తున్నామని, ఉత్తరప్రదేశ్‌లో 48 జిల్లాలలో ప్రయివేట్ సంస్థలకు విద్యుత్ రంగాన్ని అప్పగించడం జరిగిందని, తెలంగాణ రాష్ట్రంలో కూడా అందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. వాటిని ఎదుర్కునేందుకు మనమందరం ఐక్యంగా ఉండి పోరాడాల్సి ఉందన్నారు. విద్యాత్ సంస్థలు నష్టాల్లో ఉన్నాయని వాటిని ప్రయివేట్ పరం చేస్తేనే బాగుంటుందన్న ఆలోచన చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడి దారి వ్యవస్థకు కొమ్ముకాస్తూ ప్రయివేట్ విద్యుత్ సంస్థల నుంచి విద్యుత్‌ని అధిక రేటులో కొనుగోలు చేస్తున్నాయని మండిపడ్డారు. దశ, దిశ లేని ప్రభుత్వ పాలసీ వల్ల ప్రభుత్వ విద్యుత్ సంస్థలు నష్టాల్లో ఉన్నాయంటూ ప్రయివేట్ పరం చేయాలని చూస్తే తీవ్రంగా ప్రాతిఘటిస్తామన్నారు. అనంతరం టీజీయూఈఈయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ మాట్లాడుతూ విద్యుత్ రంగాన్ని ప్రయివేటుపరం చేస్తే దేశవ్యాప్తంగా ఉన్న 25 లక్షల మంది విద్యుత్ ఉద్యోగులు మెరుపు సమ్మె చేయడానికి సిద్ధమవుతారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అలాంటి ఆలోచనలు మానుకోవాలని సూచించారు. గత ప్రభుత్వం 20 వేల మందిని రెగ్యులర్ చేస్తామని చెప్పి ఆర్టిజన్‌గా నామకరణం చేసి, తక్కువ వేతనాలకు పని చేయించుకుంటున్నారని, వారికి సమాన వేతనం ఇవ్వాలని, రెగ్యులరైజ్ చేయాలని, విద్యుత్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, జీపీఎఫ్‌ను అందించాలని, మహాసభలో తీర్మానం చేసినట్లు తెలిపారు. ఉద్యోగులకు, ప్రజలకు, రైతులకు అందరికీ ప్రైవేటీకరణ జరిగితే నష్టమవుతుందన్నారు. సీఐటీయూ యూనియన్ ఆధ్వర్యంలో విద్యుత్ రంగంలో పనిచేస్తున్న వారందరం ఏకమై ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ మహాసభలో సంఘం గౌరవ అధ్యక్షులు కుమార చారి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాలస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన రాళ్ల బండి శశిధర్, యూనియన్ కంపెనీ అధ్యక్షులు సింగిరెడ్డి చంద్రారెడ్డి, యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాట మధు, యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గుంటుపల్లి సధాకర్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవి కుమార్, యూనియన్ జిల్లా అధ్యక్షులు ర్యాకం అశోక్, నాయకులు, వివిధ జిల్లాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

దేశంలో ఉచిత వైద్యాన్ని ప్రవేశపెట్టాలి

- సీపీఐ(ఎం)రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ జే.మల్లికార్జున్
- పార్టీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-పటాన్‌చెరు

దేశంలో ఉచిత వైద్యాన్ని ప్రవేశపెట్టాలని సీపీఐ(ఎం)రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ జే.మల్లికార్జున్ అన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభల సందర్భంగా ముత్తంగిలోని గాయత్రి నగర్‌లో ఆదివారం ప్రణం హాస్పిటల్స్ సహకారంతో ఫ్రీ మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ.. దేశంలో ప్రజలందరికీ ఉచిత వైద్య పథకాన్ని ప్రవేశపెట్టాలన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే దేశ ముందుకు పోతుందని.. ఉత్పత్తి జరుగుతుందన్నారు. వైద్యం ప్రస్తుత పరిస్థితుల్లో బాగా ఖరీదైనదిగా ఉన్నద న్నారు. పాలకులు ప్రజల ఆరోగ్యాన్ని ఏమాత్రం పట్టించుకో వడం లేదని ఆరోపించారు. హాస్పిటల్లో డాక్టర్లను, సిబ్బందిని పెంచాలని వైద్య పరీక్షల కోసం అత్యాధునిక పరికరాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి కే రాజయ్య మాట్లాడుతూ.. వైద్యాన్ని ఖరీదు మయం చేయకూడదని, క్యూబా, చైనా కమ్యూనిస్టు దేశాల్లో ఉన్న విధానాన్ని దేశంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు ఏరియా కార్యదర్శి నాగేశ్వరరావు, పార్టీ నాయకులు రాజు, ఆంజనేయులు, దవలప్ప, ఆసన్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

- ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శిజయరాజు
- దీక్షా శిబిరం సందర్శన.. సంపూర్ణ మద్దతు



నవతెలంగాణ-సంగారెడ్డి

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కలెక్టరేట్ వద్ద కొనసాగుతున్న దీక్ష శిబిరాన్ని ఆదివారం ఆయన సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఉద్యోగులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. 20 ఏండ్లుగా సర్వ శిక్ష అభియాన్‌లో పనిచేస్తూ వచ్చిన ఉద్యోగులకు కనీస వేతనాలు ఇవ్వడం లేదన్నారు. దశాబ్దానికి పైగా పనిచేస్తున్న ఉద్యోగులను పర్మినెంట్ చేయకపోవడం దారుణమైన విషయమన్నారు. సావిత్రి బాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిన ప్రభుత్వం బాలికల విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తున్న సమగ్ర ఉద్యోగుల సమస్యలను పట్టించుకోకపోవడం సరికాదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర ఉద్యోగులు 30 రోజులుగా పోరాడుతుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అశోక్, సురేష్ పాల్గొన్నారు.

వాహనదారులు తప్పక నిబంధనలు పాటించాలి



నవతెలంగాణ-వట్‌పల్లి

వాహనదారులు మోటర్ వెహికల్ చట్టం నిబంధనలను తప్పకుండా పాటించాని ఎస్సై విట్టల్ అన్నారు. ఆదివారం సాయంత్రం వట్‌పల్లి నుంచి జోగుపేటకు వెళ్లే రహదారిపై ఎస్సై అధ్యక్షతన వాహన తనిఖీ చేపట్టారు. లైసెన్సులు లేనివారికి, హెల్మెట్ ధరించనివారికి, పరిమితికి మించి ప్రయాణికులను తోలుతున్న ఆటో డ్రైవర్లకు, గడువు ముగిసిన ద్విచక్ర వాహనాలను నడుపుతున్న వారికి తప్పకుండా జరిమానాలు విధిస్తున్నట్టు చెప్పారు. ప్రమాదాల బారిన పడినప్పుడే హెల్మెట్, లైసెన్సులు గుర్తుకొస్తాయని.. ప్రమాదాలు సంభవించక ముందే జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వెహికల్ చెకింగ్‌లో అయనతోపాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సంగారెడ్డి
సోమవారం | 06 జనవరి 2025 | www.navatelangana.com

మృతుడి కుటుంబానికి చంద్రశేఖర్‌రెడ్డి పరామర్శ

నవతెలంగాణ-కల్హేర్



మండలంలోని మార్డి గ్రామానికి చెందిన మేధారి సాయిలు నెల రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి ఆదివారం మృతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులు పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. అధైర్య పడొద్దని ఎల్లవేళలా అండగా భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, జితేందర్ రెడ్డి,సంగారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ పిటి రామన్న, గంగారాం, బొమ్మల రాములు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ హాస్టల్‌ను సందర్శించిన సంక్షేమ శాఖ అధికారి

నవతెలంగాణ-మనూర్

మండలం కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌ను ఖేడ్ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్ ఆదివారం సందర్శించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని సిబ్బందికి సూచించారు. హాస్టల్‌లో ఉండి విద్యార్థులు బాగా చదువుకోవాలని.. క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. సెలువు దినాల్లో మాత్రమే ఇంటికి వెళ్ళాలని.. ఎప్పుడు పడితే అప్పుడు వెళ్లొద్దన్నారు. అనంతరం విద్యార్థులకు స్వయంగా అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ రాజారెడ్డి, సిబ్బంది అంబోజి ఉన్నారు.



సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా వేదాంత మౌర్య

నవతెలంగాణ-వట్‌పల్లి



సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ నూతన కమిటీని భారత్ నాస్తిక సమాజం కేంద్ర కమిటీ సభ్యుడు రవి అధ్యక్షతన హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన భవనంలో ఆదివారం ఏర్పాటు చేశారు. అల్లాదుర్గ్ మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన బాన్సువాడ వేదాంత మౌర్య రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 12 ఏండ్లుగా మూఢన మ్మకాలపై, కుల వివక్షతపై, సమాజంలో జరుగుతున్న అసమన్నతల పట్ల నిర్విరా మంగా పోరాటం చేయడాన్ని గుర్తించి రాష్ట్రస్థాయి బాధ్యతలను అప్పగిం చార న్నారు. ఇది తనకు ఎంతో గర్వకారణమన్నారు. భవిష్యత్‌లో కూడా అణగారిన వర్గాలకు అండగా ఉంటానని.. తనపై నమ్మకం ఉంచి రాష్ట్రస్థాయి బాధ్యతలు అప్పగించిన జాతీయ, రాష్ట్ర స్థాయి కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.



ఫ్రెండ్స్ దాబా ప్రారంభోత్సవంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి

నవతెలంగాణ-మనూర్

నాగలిగిద్దా మండలం కేంద్రంలో ఫ్రెండ్స్ దాబాను నూతనంగా ఏర్పాటు చేశారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఈ దాబాను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన్ను దాబా నిర్వాహకులు లాలప్ప, వెంకట్ ముదిరాజ్‌లు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయ కులు దిగంబర్‌రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, సిద్దార్థ్ రెడ్డి, శ్రీకాంత్, పండరి నాథ్, అంజిరెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా కార్పొరేటర్ పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్ పుట్టినరోజు వేడుకలను ఆదివారం ఘనంగా జరిపారు. పీఎన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామ చంద్రారెడ్డినగర్ కాలనీలోని కార్పొరేటర్ నివాసంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణానికి చెందిన వివిధ కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు కార్పొరేటర్‌ను ఘనంగా సన్మానించి పుట్టినరోజు వేడుకలు తెలిపారు. కేక్‌కట్ చేయించి సంబరాలు నిర్వహించారు.

జోరుగా అక్రమ నిర్మాణాలు

పట్టించుకోని అధికారులు

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వెంకటయ్య ఆరోపణలు



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని సర్వే నంబర్ 80, 84లో గత ఆరు నెలల నుంచి జోరుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు చూసీచూడనట్టుగా వ్యవహరి స్తున్నారని సీనియర్ కాంగ్రెస్ నేత వారాల వెంకటయ్య ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు మామూళ్ల మత్తులో ము న్సిపల్ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారని విమర్శించారు. అవినీతికి పాల్పడిన అధికారులపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఆ అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయాలని లోకల్ బాడీ కలెక్టర్‌కి విజ్ఞప్తి చేశారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-సంగారెడ్డి

కల్పగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1990 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. వారికి విద్యాబుద్ధులు చెప్పిన గురువులు లింగాగౌడ్, కృష్ణయ్య, నాగేంద్రమ్మ, సావిత్రి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. విద్యార్థులతో కలిసిపోయి అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ.. ఉన్నత స్థాయికి చేరుకున్న వారి శిష్యులను చూసి ఆనందపడుతూ అందరిని దీవించారు. చాలా ఏండ్ల తర్వాత కలుసుకున్న విద్యార్థులు వారి బాల్యం గుర్తులను నెమరు వేసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయ పలకరింపులతో వేడుకలను ఘనంగా జరిపారు.



సీజన్-4 వాలీబాల్ టోర్నమెంట్ కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని కొనాపూర్ గ్రామంలో పట్లోళ్ల శివ నాగప్ప మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 12న వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన కర పత్రాన్ని స్థానిక ఐబీలో ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 4 ఏండ్ల నుంచి యువతను ప్రోత్సహించేందుకు ఇలాంటి టోర్నమెంట్‌లు, అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాల్లోని యువకులు, క్రీడాకారులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మొదటి బహుమతిగా రూ.30,000, రెండో బహుమతిగా రూ.20,000 నగదు ట్రోఫీతో ఇవ్వనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్లోళ్ల శివనాగప్ప ఫౌండేషన్ అధ్యక్షులు పట్లోళ్ల నందీశ్వర్, మెంబర్ ధీరజ్, హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ అధ్యక్షులు రాహుల్, సభ్యులు పవన్, రాహుల్ పాటిల్, సునీల్,సంగమేశ్వర్, నబి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ప్రారంభమైన ఖిజర్ యఫై గోల్డ్‌కప్



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని బాగారెడ్డి క్రీడా మైదానంలో ఖిజర్ యఫై గోల్డ్ కప్ క్రికెట్ పోటీలు ఆదివారం ఉత్సాహ కర వాతావరణంలో ప్రారంభమయ్యాయి. సీనియర్ ఫుట్ బాల్ ప్లేయర్ ఐజాజ్ ఖాన్ ముఖ్య అతిథిగా హాజరై ఈ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. జహీరాబాద్ ప్రాంతంలో క్రికెట్ పోటీలను సజీవంగా ఉంచుతూ స్థానిక యువ ఆట గాళ్లకు ప్రేరణగా నిలిచి ఇంతపెద్ద ఎత్తున క్రీడలను నిర్వహి ంచడం అభినందనీయమని కొనియాడారు. ముందుగా ఖిజర్ యఫై త్రివర్ణ బెలూన్‌లను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. కాగా ఎలాంటి స్వార్థం లేకుండా ఇంతచక్కటి టోర్నీ నిర్వహించడం.. కులమతాలకు అతీతంగా దేశం నలుములల నుంచి క్రీడాకారులను పరిచయం చేసి స్థానిక యువకులను క్రికెట్ పై మక్కువ పెరిగే విదంగా ఖిజర్ యఫై చొరవ చూపడం అభినందనీయమని ఐజాజ్ ఖాన్ అన్నారు. కాగా మొదటిరోజు షా సీసీ బార్కస్ , జై సేవాలాల్ జట్ల మధ్య జరిగిన పోటీల్లో షా బార్కస్ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్నది. సేవాలాల్ జట్టు నిర్ణిత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 190 పరుగులు చేయగా.. 191 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన షా బార్కస్ 18 ఓవర్లలో 150 పరుగులకు ఆలౌట్ అయ్యింది. దాంతో 40 పరుగుల తేడాతో సేవాలాల్ జట్టు విజయం సాధించి క్వార్టర్ ఫైన ల్‌కు అర్హత సాధించింది. కాగా ఆఫ్రిది 94 పరుగులు చేసి రనౌట్ అవ్వగా, హిమాలయ 64 పరుగులకు ఔట్ అయ్యా రు. సేవాలాల్ బౌలర్ గౌరీ శంకర్ కు ముఖ్య అతిథి కాంగ్రెస్ పార్టీ నాయకులు జి.శుక్లవర్ధన్ రెడ్డి చేతుల మీదుగా వేయి రూపాయల నగదు, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ప్రద ానం చేశారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు గడ్డం జనార్దన్, ఎంపీటీసీ బొమ్మ దేశెట్టి పాటిల్, ఆహ్వాన కమిటీ చైర్మన్ రాములు నేత, మాజీ కౌన్సిలర్ నామ రవికిం ణ్ గుప్త, అదం యఫై, అబుద్ యఫై, తహ యఫై, నిర్వా హక కమిటీ అధ్యక్షుడు సంతోష్ గుప్త, జ్యోతి పండల్, తులసీదాస్ గుప్త, అప్పం శ్రవణ్, అప్సర్ దిల్దర్, వ్యాఖ్యాతలు అబ్దుల్లా సిద్దిఖీ, మొహమ్మద్ షోయబ్, మొహమ్మద్ ఫెరోజ్, మీడియా ఇంచార్జ్ సయ్యద్ మహెబూబ్ అలీ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, చందు, మెయిన్, రాకేష్ పబ్బతి, రాధిక రెడ్డి, విజయ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడలకు ఎల్లవేళలా సహకారం అందిస్తాం..

క్రీడలకు తమ సహాయ సత్కారం ఎల్లవేళలా ఉంటాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్లవర్ధన్ రెడ్డి అన్నా రు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ బహుమతులను, ట్రోఫీని అందిం చిన అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడు తూ.. జహీరాబాద్ క్రీడా మైదానంలో ఎంతోమంది యువ కులు క్రికెట్ ఆడి జాతీయ స్థాయి పోటీల్లో రాణించారన్నారు. ఉత్తమ క్రీడాకారులను తయారు చేయడం జహీరాబాద్ నాయకుల్లో ఉన్న లక్ష్యం.. ఆ లక్ష్యాన్ని ఖిజర్ యఫై కొనసా గించడం ఎంతో హర్షించేదగ్గ విషయమన్నారు. రాజకీ యాలకు అతీతంగా క్రీడలు నిర్వహించడం.. గత మూడేం డ్లుగా క్రమం తప్పకుండా క్రికెట్ పోటీలను నిర్వహించి దేశ నలుమూలల నుంచి క్రీడాకారులను రప్పించి పోటీలు నిర్వహించడం ఎంతో అభినందించదగ్గ విషయమన్నారు.



రోడ్డు పనులు పరిశీలించిన మున్సిపల్ వైస్ చైర్మెన్

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ మున్సిపాల్టీ పరిధిలోని చాంద్‌ఖాన్‌పల్లి శివారు నుంచి కంగ్టి రహదారి వరకు జరుగుతున్న ఫార్మేషన్ రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ వైస్ చైర్మెన్ దారం శంకర్ మాజీ ఎంపీటీసీ పండరీరెడ్డితో కలసి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నారాయణఖేడ్ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సహకారంతో ఖేడ్ మున్సిపాల్టీ పరిధిలోని కరసగుత్తి రహదారి నుంచి కంగ్టి రహదారి, చాంద్‌ఖాన్‌పల్లి నుంచి కంగ్టి రహదారి వైపు వరకు ఫార్మేషన్ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతు న్నాయన్నారు. ఈ ఫార్మేషన్ రోడ్డు నిర్మాణంతో పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ జరుగుతుందన్నారు. నారా యణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలో జరుతున్న రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతగా చేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రామకృష్ణ, అంజిరెడ్డి, బాబురావు, నగేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మ రక్షణకు, క్రమశిక్షణకు కరాటే దోహదం



నవతెలంగాణ-కంది

స్వీయ ఆత్మరక్షణకు, క్రమశిక్షణకు కరాటే విద్య దోహ దం చేస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. మండలంలోని ఎద్దుమైలారం గ్రామ పరిధిలోని ఓడీఎఫ్ సారత్ కమ్యూనిటీ హాల్లో నిర్వాహకులు శ్రీనివాస్, బృందం ఆధ్వర్యంలో ఎనిమిదో స్టేట్ లెవెల్ సక్సెస్ శోటోకాన్ కరాటే పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, టీజీఐఐసీ చైర్మెన్ నిర్మల జగ్గారెడ్డితో కలిసి నీలం మధు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యుద్ధకళగా ప్రచారంలోకి వచ్చిన కరాటే వ్యక్తిగత ఆత్మ రక్షణతో పాటు వ్యాయామంగా పనికొస్తుంద న్నారు. మహిళలు తమ రక్షణ కోసం కరాటేను నేర్చుకోవా లని సూచిం చారు. కరాటే శిక్షణ అందిస్తూ ఎంతోమంది కరాటే సాధకులను తయారు చేస్తున్న సక్సెస్ షోటోకన్ కరా టే నిర్వాహకులను అభినందించారు. భవిష్యత్తులో కరాటే యోధులకు పూర్తిస్థాయిలో తన సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మెన్ గడిల రాంరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి రాజు, తలారి ఈశ్వర్, ఎద్దు మైలరం గ్రామ మాజీ సర్పంచ్ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బండల మల్లన్న జాతర మహోత్సవం

నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని ఆల్విన్‌కాలనీ శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ కేతకి రేణుక ఎల్లమ్మ మల్లికార్జున స్వామి ఆలయంలో ఆదివారం నిర్వహించిన స్వామి వారి కళ్యాణ మహోత్సవం, జాతరలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి దంప తులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయా లకు జాతరలు ప్రతీక అన్నారు. నియోజకవర్గంలో నూతన దేవాలయాలతో పాటు పురాతన ఆలయాల జీర్ణోద్ధారణకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమ ంలో పటాన్‌చెరు మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, ఎమ్మెల్యే జీఎంఆర్ సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి, గూడెం పల్లవి విక్రమ్ రెడ్డి, మల్లేష్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



పెండింగ్ పీఎఫ్ డబ్బులను తక్షణమే చెల్లించాలి

నవతెలంగాణ-సదాశివపేట



మున్సిపల్ కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని.. గత నాలుగు నెలల నుంచి పెండింగ్లో ఉన్న పీఎఫ్ డబ్బులు తక్షణమే చెల్లిం చాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు రెండోరోజైన ఆదివారం నిరసన దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. గత నాలుగు నెలల నుంచి మున్సిపల్ కార్మికుల పీఎఫ్ డబ్బులు చెల్లించకపోవడం దుర్మార్గమన్నారు. మున్సిపల్ కార్మికులు అనేక రకాల పనులు చేస్తున్నారని.. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంతోపాటు పట్టణ ప్రజలకు తాగడానికి మంచినీటి సౌకర్యం కల్పిస్తున్నారన్నారు. కరోనా సమ యంలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రజలకు సేవ చేశారన్నారు. కానీ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల వారికి పీఎఫ్ డబ్బులు అకౌంట్‌లో జమ చేయకపోవడం అన్యాయమన్నారు. అనేక ఏండ్ల నుంచి పనిచేస్తున్నా.. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగడం లేదన్నారు. రూ.26 వేల వేతనం ఇస్తామని చెప్పిన హామీని ఈ ప్రభుత్వం నిలబెట్టుకోవాలన్నారు. కార్మిక సమస్యల పరి ష్కారం నాలుగు నెలల పెండింగ్ పీఎఫ్ డబ్బులను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయం ఎదుట నేడు ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని మున్సిపల్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు చౌదరి మనీష్, నగేష్,రవి మాణిక్యం, రుక్మమ్మ మొగులమ్మ,సంతోష, ప్రమీల,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ





నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని మార్డి గ్రామానికి చెందిన మేదరి సాయిలు ఇటీవలే మృతి చెందాడు. ఈ విషయం తెలుసు కున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి ఆదివారం మృతుని ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. అనంతరం అదే మండలంలోని ఇంద్రానగర్ గ్రామానికి చెందిన సామెల్ సార్ తల్లి ఇటీవల మరణించగా.. వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ అలీ, మాజీ సర్పంచ్ రాములు నాయక్, ఉపసర్పంచ్ నాగనాథ్, బీఆర్ఎస్ కార్యకర్తలు కుమ్మరి శీను, దాడే వెంకటి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దారెడ్డిపేట గ్రామాభివృద్ధే లక్ష్యం

నవతెలంగాణ-చౌటకూర్



తన స్వగ్రామమైన పెద్దారెడ్డిపేటను అన్ని విధాల అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుమ్మరి లింగయ్య అన్నారు. ఆయన ఇంటి వద్ద ఆదివారం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి నూతన సంవ త్సర క్యాలెండ ర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత ఎవ్వరికి బానిస కాకుండా గ్రామాభివృద్ధి కోసం ముందుకు రావాలని కోరారు. గ్రామాన్ని అన్ని విధాలు గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో ఉన్నతమైన ఉద్యోగాన్ని వదులుకొని గ్రామంలో సేవచేస్తున్నానన్నారు. మూడు నెలల్లో గ్రామంలో బోర్లు, రోడ్లు, నాలాలను శుభ్రం చేయడంతోపాటు ఇండ్లకు మంచినీటి సౌకర్యం లాంటి పనులను తనసొంత డబ్బులతో ఏర్పాటు చేశానన్నారు. గతంలో తమ కుటుంబం బీద స్థితిలో ఉండేదని.. మంచినీళ్లు తాగి బతికిన రోజులు ఉన్నాయని గుర్తు చేశారు. అలాంటి పరిస్థి తులు ఎవ్వరికి రాకుండా ఉండాలని గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆందోల్ నియోజకవర్గంలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దటానికి అందరూ సహకరి ంచాలని కోరారు. తాను కష్టపడి సంపాదించిన దాంట్లో నుండి గ్రామాభివృద్ధికి తన వంతు ఖర్చు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్దగొల్ల సుభాష్, ఎర్ర మల్లేశం, చోటేసాబ్, కూనదొడ్డి ప్రభు, పట్నం ప్రవీన్, బండల్ల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల కాలుష్యం నుంచి ప్రజలను కాపాడాలి



నవతెలంగాణ-కొండాపూర్

మండలంలో విస్తృతంగా నెలకొల్పిన పరిశ్రమల ద్వారా వెలువడే కాలుష్యం నుంచి ప్రజలను కాపాడాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.రాజయ్య పిలుపునిచ్చారు. పార్టీ రాష్ట్ర నాల్గో మహాసభల జయప్రదానికి మండల ంలోని తెర్పోల్‌లో ఇంటింటి విరాళాల సేకరణ కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ.. మండలంలో అనేక పరిశ్రమ లు ఏర్పాటు చేసినప్పటికీ మండల ప్రజానీకానికి ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో పరిశ్రమల యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తున్నదన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులను తీసుకువచ్చి కనీస సౌకర్యాలైన ఈఎస్ఐ, పీఎఫ్, బోనస్ లాంటివి కల్పించకుండా వెట్టి చాకిరి చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమలు వెదజల్లే కాలుష్య జలాలతో చెరువులు, కుంటలు పూర్తిగా కాలుష్యమై పంటలు పండకుండా రైతులు నష్టపోతున్నారన్నారు. అలాంటి పరిశ్రమలపై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానికులకు ఉద్యోగాలు కల్పించకుండా, కార్మిక హక్కులను కాలరాస్తున్న యాజమా న్యంపై రాబోయే రోజుల్లో ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి.నరసింహారెడ్డి, మండల కమిటీ సభ్యులు బాబురావు, పార్టీ నాయకులు పాండు పి.శ్రీకాంత్, పి.నర్సింలు, కే.మధు గౌడ్, బి.శ్రీకాంత్, సుదర్శన్,అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షులుగా విజయరావు

నవతెలంగాణ-సదాశివపేట

మండల పరిధిలోని మద్దికుంటలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఆదివారం నిర్వహించా రు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ సదాశివపేట మండల అధ్యక్షులుగా బంగరి గారి విజయరావు, ఉపాధ్యక్షులుగా రేండ్లపల్లి కృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శంకర్ మాదిగ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ జరిగేంతవరకు ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు నోటిఫికేషన్లు వేయొద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల ాధ్యక్షులు విజయరావు మాట్లాడుతూ.. మాదిగలు ఐక్యమత్యంతోకలిసి పోరాటం చేసి మన హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. తమపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన జిల్లా నాయకులకు మండల నాయకులకు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో కొండాపూర్ మండల మహిళా అధ్యక్షురాలు భాగ్యమ్మ, జిల్లా ప్రచార కార్యదర్శి రమేష్, కొండాపూర్ మండలాధ్యక్షులు రాకేష్, దాసరి సంఘం నాయకులు దుర్గేష్, మద్దికుంట గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులు గడ్డం ప్రేమానందం తదితరులు పాల్గొన్నారు.



గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాన్ని వెంటనే చెల్లించాలి

- సీఐటీయూ మండల కార్యదర్శి గౌరీ



నవతెలంగాణ-వెల్దుర్తి

గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్‌లో ఉన్న ఐదు నెలల వేతనాన్ని వెంటనే చెల్లించాలని సీఐటీయూ మండల కార్యదర్శి గౌరీ అన్నారు. లేనియెడల మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. మండల కేంద్రంలో, మండలంలోని అందుగులపల్లి, ధర్మారం, దామరంచ, మన్నె వారి జలాల్పూర్, యశ్వంతరావుపేట్, మరికొన్ని గ్రామపంచాయతీల కార్మికులతో కలసి సమావేశం ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి గౌరీ మాట్లాడారు. చాలీచాలని జీతాలతో గ్రామాలన్నీ పరిశుభ్రంగా చేయడానికి నిమగ్నమైన గ్రామపంచాయతీ కార్మికులకు ఐదు నెలలుగా వేతనాలు ఇవ్వక ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు. వెంటనే ఐదు నెలల బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. సంక్రాంతి లోపు వేతనాలు చెల్లించకపోతే గ్రామాలన్నీ కంపుకొట్టే విధంగా పంచాయతీ కార్మికులతో కలిసి ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

నవతెలంగాణ మెదక్

3

సోమవారం | 06 జనవరి 2025 | www.navatelangana.com

రెండు లక్షల పదివేల ఎల్‌ఓసీ అందజేత



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధి అందుగులపల్లి గ్రామానికి చెందిన దొంకెన సత్యమ్మకి హైదరాబాదులో పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి ఆపరేషన్ నిమిత్తం మంజూరైన రూ.2 లక్షల పదివేల ఎల్ఓసి పత్రాన్ని బాధిత కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు ఆస్పత్రుల్లో చికిత్స నిమిత్తం అవసరం ఉన్న పేదలకు ఈ సీఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వడ్ల నర్సింలు, దొంకెన ఎగొండ, కర్రే పాపా గౌడ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ఆవుసుల నరసింహులు, వెంకట్ తదితరులు ఉన్నారు.

జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు కొంతన్ పల్లి విద్యార్థి



నవతెలంగాణ-శివ్వంపేట

మండలంలోని కొంతాన్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థి కే.హారిక జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు శిక్షకులు అల్లి నరేష్ ఆదివారం తెలిపారు. ఈనెల 2న సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన సెలక్షన్‌లో పాల్గొన్న హారిక ఉత్తమ ప్రతిభ కనబరిచి, ఈనెల 7 నుంచి 13 వరకు రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్‌లో జరిగే సీనియర్ జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైందని నరేష్ తెలిపారు. ప్రస్తుతం హారిక బీటెక్ తృతీయ సంవత్సరం కసిరెడ్డి నారాయణ రెడ్డి కాలేజ్ అఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో చదువుతుంది. జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక పట్ల పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి, మండల సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్, మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు నాగేశ్వరరావు, తాజా మాజీ సర్పంచులు గైనిబైటి శ్రీనివాస్ గౌడ్, కన్నారం దుర్గేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు సంతోష్ కుమార్, డీలర్ జగ జీవన్ రెడ్డి, భూమా లింగం, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-నర్సాపూర్

పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నర్సాపూర్‌లో ఆదివారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన పోలీసుల, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నర్సాపూర్ పట్టణానికి చెందిన ఎద్దు రవి 36 సంవత్సరాలు అనే యువకుడికి గత కొన్ని సంవత్సరాలుగా కడుపు నొప్పి రావడంతో వివిధ ఆస్పత్రులలో చికిత్స చేయించుకున్నప్పటికీ కడుపు నొప్పి తగ్గలేదు. అయితే తరచూ ఈ విషయమై భార్యతో తన బాధను చెప్పుకునే వాడు శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని మల్లన్న చెరువు వద్ద ఎద్దు రవి కడుపునొప్పి భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటున్నానని భార్యకు ఫోన్ చేసి చెప్పి ఫోన్ కట్ చేశాడు. ఈ విషయమై రవి భార్య అనిత కుటుంబ సభ్యులకు చెప్పడంతో కుటుంబ సభ్యులు వెళ్లి చూసె సరికి పురుగుల మందు తాగి పడిపోయి ఉన్నాడు వెంటనే కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాదులోని యశోద ఆసుపత్రికి తరలించారు. ఎద్దు రవి శనివారం రాత్రి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ విషయమై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లింగం తెలిపాడు.

పిల్లలు తల్లిదండ్రులు చెప్పినట్టుగా వినాలి





నవతెలంగాణ-మెదక్

పిల్లలు తల్లిదండ్రులు చెప్పినట్లుగా వింటే వారి భవిష్యత్తు బంగారంలా ఉంటుందని పెంత కోస్తూ పాస్టర్ పౌలు తెలిపారు. మండలంలోని కూచనపల్లి గ్రామంలోని సీజీఎస్ఎమ్ చర్చిలో నిర్వహించిన ప్రత్యేకమైన ప్రార్థనలో ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూత్ ఎక్కువ మద్యపానాలకు, డ్రగ్స్‌కు, పోలీసులుగా మారకుండా తమ తల్లిదండ్రులు చెప్పినట్లు వింటే వారి భవిష్యత్తు భంగం బంగారంలా ఉంటుందన్నారు. ఆధునిక పోకడలకు పోకుండా కుటుంబాల పరిస్థితులను అర్థం చేసుకొని ముందుకు సాగాలన్నారు. లోకంలో ఎంతోమంది పిల్లలు, తల్లిదండ్రులను బాధపెట్టి డబ్బులు లాక్కుంటున్నారు. మద్యానికి బనిసలు అవుతున్నారని తెలిపారు. పిల్లలు తిరిగి పెద్దగా రాగానే చక్కగా చదువుకొని ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని ఆయన హితువు పలికారు. కొందరు యువత పెడదారి పడుతున్నారని చెప్పారు. ఈ ప్రార్థనలో సుధాకర్, దుర్గారి, రమేష్ స్వామి, లింగంపల్లి శ్రీను, సంసోన్, కర్రె రాజు సుధాకర్, తుడుం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎస్ఐ చర్చిలో పాస్టర్ ఎడ్వర్డ్

ప్రతి ఒక్కరు దేవుని పట్ల భయభక్తులు కలిగి ఉండాలని సీఎస్ఐ పాస్టర్ ఎడ్వర్డ్ తెలిపారు. హవేలిఘనపురం మండలంలోని కూచనపల్లి గ్రామంలోని సీఎస్ఐ చర్చిలో సెంట్రల్ ఫాస్ట్ రేట్ ఇన్చార్జి గురువులు రెవరెండ్ ఎడ్వర్డ్ పాల్గొని దైవ సందేశం అందించారు. 2000 సంవత్సరాల క్రితం ఐగుప్తుగుప్తదేశంలో ప్రజలను బాధపెడుతున్న పరోరాజు వారి నుంచి కాపాడేందుకు దేవుడు మోషేను ఏర్పరచుకున్నాడని, బానిస బ్రతుకుల నుంచి విడిపించడం జరిగిందని చెప్పారు. అలనాడే ప్రజల కోసం ఏసుక్రీస్తు నడుము అవతారంగా అవతరించాడని వంశానికి చెందిన వారే ఏసుక్రీస్తును చిత్రం హింసలు పెట్టి సిలువ వేశారని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆయన బాటలో ప్రయనించి క్షమించు, ప్రేమించే, క్షమించే గుణాలను అలవర్చుకోవాలని ఆయన పునరుద్ఘాటించారు. ఈనెల 12వ తేదీన ప్రత్యేక ప్రార్థనలు ఉంటాయని వాటికి అందరూ హాజరు కావాలని కోరారు. మహిళలు ప్రత్యేకమైన పాటలు పాడిన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ పాస్టరేట్ గురువులు రేవా రెండ్ అబ్రహం సంఘ నాయకులు మద్దెల మానయ్య సంఘము స్టువార్డు తలారి, స్వామి, తలారి సాయిలు, పంపం కృష్ణయ్య, అరుణ్ కుమార్, పంపం వెంకటి, రాఘవ దేవయ్య రాడవా వెంకటి, లక్ష్మణ్‌తోపాటు 50 మంది మహిళలు పాల్గొన్నారు.

కరాటేలో సత్తా చాటిన రత్నాపూర్ విద్యార్థులు

- గోల్డ్ మెడల్ ప్రదానం చేసిన షోటో కాన్ స్పోర్ట్స్ అకాడమీ.



నవతెలంగాణ-శివ్వంపేట

మండలంలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన పలువురు విద్యార్థులు కరాటేలో సత్తా చాటి శభాష్ అనిపించుకున్నారు. రత్నాపూర్ గ్రామానికి చెందిన ఊట్ల అరుణ్‌కు కరాటేలో గ్రాండ్ ఛాంపియన్ షిఫ్ గోల్డ్ మెడల్ రావడం జరిగినది. షోటో కాన్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నర్సాపూర్ సాయికృష్ణ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఓపెన్ నేషనల్ మార్షల్ ఆర్ట్స్, కుంగుఫూ అండ్ కరాటే ఛాంపియన్ షిఫ్ కార్యక్రమంలో ఆదివారం ఆరుగురు విద్యార్థులకు బంగారు పథకాలను అందుకోవడం జరిగినది. గ్రామానికి చెందిన అరుణ్, దుర్గ, బాలేష్, విష్ణువర్ధన్, వెంకటేష్, కార్తీక్, బంగారు పథకాలను సాధించారు. ఉట్ల అరుణ్ గ్రాండ్ ఛాంపియన్ షిఫ్, ఆరుగురు విద్యార్థులు గోల్డ్ మెడల్ అందుకోవడం పట్ల కరాటే గ్రాండ్ మాస్టర్ నర్సింగరావు, మాస్టర్ సుధాకర్ ఆనందం వ్యక్తం చేశారు. తమ పిల్లలు బంగారు పథకాలు సాధించడంతో విద్యార్థుల తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

పోగొట్టుకున్న సెల్ ఫోన్ తిరిగి అందజేసిన పోలీసులు



నవతెలంగాణ-నార్సింగి

చెరుకు రసం వ్యాపారి పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను.. గుర్తించి బాధితుడికి స్థానిక ఏఎస్ఐ శంకర్ తిరిగి అప్పగించారు. శంకర్ తెలిపిన వివరాల ప్రకారం చేగుంటకు చెందిన బద్రీ మండల కేంద్రంలో బండిపై చెరుకు రసం అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నాడు. తన వ్యాపారంలో లీనమై ఉండగా అతని సెల్ ఫోన్‌ను ఎక్కడో పారేసుకున్నాడు. రోడ్డుపై సెల్‌ఫోన్ పడి ఉండడాన్ని నార్సింగి మండల కేంద్రానికి చెందిన, పూసల శంకర్ గమనించి నార్సింగి పోలీసులకు అప్పజెప్పాడు. ఫోన్ యజమాని కోసం దర్యాప్తు చేసి సెల్ ఫోన్ యజమాని బద్రీకి ఆదివారం స్టేషన్‌కు పిలిచి నిర్ధారించుకుని ఫోన్‌ను అందజేశారు. తాను పోగొట్టుకున్న ఫోన్‌ను బాధ్యత గల పౌరుడిగా, జాగ్రత్తగా పోలీసులకు అప్పజెప్పిన పూసల శంకర్‌కు, తన ఫోన్‌ను తనకు అందజేసిన పోలీసులకు బద్రీ కృతజ్ఞతలు తెలిపాడు. రోడ్డుపై దొరికిన ఫోన్‌ను అన్యాక్రాంతం కాకుండా, మంచి పౌరుడిగా స్టేషన్‌లో అప్పగించిన పూసల శంకర్‌కు ఏఎస్ఐ శంకర్ ఈ సందర్భంగా అభినందించారు.

సీపీఐ(ఎం) మహాసభలను విజయవంతం చేయాలి

- యేడాదికి ఎకరాకు రూ.15 వేలు ఇస్తామన్నా ఎన్నికల హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కదారి నర్సమ్మ



నవతెలంగాణ-మెదక్ టౌన్

ఈనెల 25 నుంచి 28 వరకు నాలుగు రోజుల పాటు సంగారెడ్డి జిల్లాలో జరిగే సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయాలని, సీపీఐ(ఎం) పార్టీ మెదక్ జిల్లా కార్యదర్శి కదారి నర్సమ్మ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటి సారిగా ఉమ్మడి మెదక్ జిల్లా సంగారెడ్డి జిల్లాలో సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నామన్నారు. నిరంతరం పేదలు, కార్మికులు, ఉద్యోగులు, కష్టజీవులు హక్కుల కోసం పార్టీ పోరాడుతుందన్నారు. ప్రజాస్వామ్యం, లౌక్య విధానం, సామాజిక న్యాయం కోసం అంకితభావంతో పార్టీ ఉద్యమిస్తుందన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రభుత్వ రంగ రక్షణ కోసం పోరాటాలు చేసిందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను, చట్టాలను లేబర్ కోడ్స్ పేరుతో కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. రాజ్యాంగంపై దాడులు చేస్తుందన్నారు. జమిలి ఎన్నికల పేరుతో ఒకే దేశం, ఒకే ఎన్నికలు ఉండాలన్నా ఉద్దేశంతో రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు చేస్తుందన్నారు. రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌పై పార్లమెంట్‌లో రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న కేంద్ర బీజేపీ హెూం మంత్రి అమిత్ షా అంబేద్కర్‌ను కించపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు. లౌకిక విధానానికి కట్టుబడి ఉండాలని భారత రాజ్యాంగంలోనే ఉందన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమవుతుందన్నారు. ఏ ఒక్క గారంటీ ఇప్పటి వరకు పూర్తిగా అమలు చేయడం లేదన్నారు. గతంలో రైతులకు రైతు భరోసా సంక్రాంతి నుంచి ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు మళ్ళీ తేది 26 జనవరి నుంచి ఇస్తామని, అందులోనూ ఆంక్షలు పెట్టి రైతులకు ఇబ్బందులు పెట్టే ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఎన్నికలకు ముందు ఎకరాకు రూ.7500లు ఇస్తామని చెప్పిన, కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు మాట మార్చి ఎకరాకు రూ.6 వేలు ఏడాదికి, రూ.12 వేలు మాత్రమే ఇస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసన్నారు. ఈ మహాసభలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక విధానాలపై, ప్రజలు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఈ మహాసభలో అన్ని తరగతుల ప్రజలు, కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ.మల్లేశం, కె.మల్లేశం, బాలమణి, మహేందర్ రెడ్డి, బసవరాజు, జిల్లా కమిటీ సభ్యులు నాగరాజు, భాగయ్య అజయ్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానం

- వెంకటరమణను ఆదర్శంగా తీసుకుని ప్రతి గ్రామాల్లో కెమెరాలను ఏర్పాటు చేయాలి
- నేరనియంత్రణకు పోలీసులతో సహకరించాలి
- స్వంత డబ్బుతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన వెంకటరణను అభినందించిన ఎస్పీ



నవతెలంగాణ-మనోహరాబాద్

ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని గ్రామాల్లో నేరాల నియంత్రణ కోసం ప్రతి గ్రామాల్లో సీసీ వెంకటరమణను ఆదర్శంగా తీసుకుని సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నేరాల నియంత్రణ కోసం పోలీసులకు సహకరించాలని మెదక్ జిల్లా ఎస్పి ఉదయ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని జీడిపల్లి గ్రామంలో గ్రామానికి చెందిన వెంకటరమణగుప్త సుమారు రూ.20 లక్షల స్వంత డబ్బును వెచ్చించి గ్రామంలో 68 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయగా ఆదివారం జిల్లా ఎస్పి ఉదయ్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున స్వంత డబ్బును వెచ్చించి సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం అభినందనీ యమన్నారు. మనోహరాబాద్ మండలం పూర్తిగా పారిశ్రా మికంగా అభివృద్ధి చెందిందని వెంకటరమణను ఇతరులు ఆదర్శంగా తీసుకుని సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నేరాల నియంత్రణ కోసం పోలీసులకు సహకరించాలని సూచిం చారు. ఇక్కడ పూర్తిగా అభివృద్ధి జరిగిందని ప్రతి ఒక్కరికి భద్రత అవసరమని అందుకు పోలీసు వ్యవస్థ చాలా ముఖ్యమన్నారు. వారికి సహకారం అందే విదంగా ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. క్రేం ఫ్రీ ఏరియాగా మండలాన్ని ఏర్పాటు చేయడానికి పోలీసులకు సహకరించాలని ఎక్కడ చూసినా పోలీసుల గస్తీని పెంచినట్లు తెలిపారు. నేరాలు ఎక్కడ జరిగినా దానిని వెంటనే గుర్తించే పరిస్థితి ఉండాలని అందులో బాగంగానే నేనుసైతం అనే కార్యక్రమాన్ని తీసుకున్నట్లు తెలిపారు. అందులో పబ్లిక్ సెక్యూరిటీ ఆక్ట్ అనేది ఉందని ఎవరైనా షాపు, వ్యాపార సముదాయం కాని ఏర్పాటు చేస్తే ముందుగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. సీసీ కెమెరాలు ఉంటే నేరాలను త్వరగా డిటెక్ట్ చేయడం జరుగుతందని తెలిపారు. ఇంత చిన్న గ్రామంలో 68 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం తన సర్వీసులో ఇదే మొదటిదన్నారు. కెమెరాలను పెట్టించడానికి పారిశ్రామిక వేత్తలను అడిగి మరీ పెటించాల్సి వచ్చేదని కానీ ఎవరు అడగకుండానే ఇంత పెద్దఎత్తున కెమెరాలను ఏర్పాటు చేయడం వెంకటరమణ ఆదర్శవంతుడని తెలిపారు. కెమెరాలను ఎట్టడం ముఖ్యం కాదని వాటిని పనిచేసే విదంగా చడడం ముఖ్యమన్నారు. ఏదైనా వ్యవస్థ బాగుపడాలంటే నేరరహిత సమాజంగా ఉండాలని అలా ఉండాలంటే పోలీసు వ్యవస్థ బాగా పనిచేయాల్సి ఉంటుం దని అందుకు అన్ని వ్యవస్థలు కూడా పోలీసులకు సహక రించాల్సి ఉంటుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివార ణ ప్రతి ఒక్కరిభాద్యత అని ఒక్క జిల్లాలోనే సుమారు 300 మంది చనిపోయారని అందులో మొత్తం యువకులె అధికం అన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు నిబందనలను పాటించి వాహనాలను నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డిఎస్‌పి వెంకటిరెడ్డి, సీఐ రంగ కృష్ణ, మనోహ రాబాద్ ఎస్ఐ సుభాష్‌గౌడ్, చిల్డ్రన్స్ స్కూల్ కరస్పాండెంట్ వరప్రసాద్‌లతో పాటు గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ పటిష్టతకు ప్రతీ కార్యకర్త పనిచేయాలి

- స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసి కట్టుగా పనిచేసి అభ్యర్థులను గెలిపించుకోవాలి
- గెలిచి సంవత్సరం గడుస్తున్నా ఒక్కసారి కూడా కలువలేదు
- పార్టీకోసం పనిచేస్తున్న తమను గుర్తించడంలేదు
- తమను ఒక్కసారైనా కేసీఆర్‌ను కలిపించాలి
- ఆత్మీయ సమ్మేళనంలో కార్యకర్తల ఆవేదన



నవతెలంగాణ-మనోహరాబాద్

బీఆర్ఎస్ పటిష్టతకు ప్రతి ఒక్క కార్యకర్త కలిసికట్టుగా పనిచేయాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ నుంచి పోటీలో ఉండే అభ్యర్థుల గెలుపుకోసం ప్రతి ఒక్కరు పనిచేసి గెలిపించుకునే భాద్యత అందరిపై ఉందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ర్యాకల శేఖర్‌గౌడ్ సూచించారు. ఆదివారం మనోహరాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళణ కార్యక్రమాన్ని ఓ ప్రైవేటు అతిధిగృహంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త కానీ నాయకులు కానీ కలిసి కట్టుగా పనిచేసి పార్టీ అభివృద్ధికి పటుపడాలని సూచించారు. ఈ సందర్భంగా ఆత్మీయ సమ్మేళణానికి హజరైన కార్యకర్తలు తమ మనోవేదనను తెలిపారు. పార్టీ నుంచి గెలిచిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను గెలిపించుకున్నా ఇప్పటి వరకు తమను కనీసం కలవడంలేదని తమ బాదలను కూడా వినేపరిస్థితి లేదన్నారు. మనోహరాబాద్ మండలంలోపార్టీకి కనీసం మండల పార్టీ అధ్యక్షులు లేని పిరిస్థితి ఉందని ఉన్న పార్టీ అధ్యక్షులు పార్టీ మారినట్లు తెలిపారు. వెంటనే కార్యకర్తల మనోభిష్టం మేరకు పార్టీ అధ్యక్షుని ఎన్నికను నిర్వహించాలని కోరారు. పార్టీ ఇచ్చే కార్యక్రమాలను ముందుండి నడిపే పార్టీ అధ్యక్షుడు లేకపోవడం ఎంత వరకు సమజసమన్నా అన్నారు. అలాగే తమను కేసీఆర్‌ను ఒక్కసారైనా కలిపించాలని వారు కోరారు. కేసీఆర్ గెలిచినప్పటి నుంచి ఇప్పటి వరకు తమను కలవలేదని తెలిపారు. గతంలో పార్టీలో వర్గ విబేదాలు జరిగాయని ఎవరికి తోచిన విదంగా వారు రాజకీయలు చేయడంతో సామాణ్య కార్తలు నలిగిపోయారని అలా కాకుండా ఇప్పుడు కలిసి కట్టు ఉండే విదంగా చూడాలని అందరిని కలుపుకుపోయే నాయకుడిని కార్యకర్తల అభిమతం మేరకు మండల పార్టీ అధ్యక్షుడిని ఎన్నుకోవాలని వారి అభిప్రాయాలను తెలిపారు. ఇక నుంచి వరం పదిరోజుల కొకసారి కార్యకర్తల సమావేశాలను ఏర్పాటు చేసుకుని వారి సాదకబాదకాలను తెలుసుకునేందుకు ఏర్పాటు చేసుకొందామని శేఖర్‌గౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో కూచారం గ్రామ కమిటీ అధ్యక్షులు దాసరి నరేష్‌ముదిరాజ్, మాజీ సర్పంచ్ బడికోలు మాదవరెడ్డి, కోఆప్షన్ సభ్యులు మున్వర్, నాయకులు ఉదయ్‌రంజన్‌గౌడ్, రాహులరెడ్డి, మహిపాల్ రెడ్డి, సాయి, జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పంచమి రేణుకుమార్, మంచ శ్రీరాం, రతన్‌లాల్‌లతో పాటు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే చర్యలు తీసుకుంటాం

- ఎస్ఐ జి.శివానందం



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పట్టణం కేంద్రంలో బాల కార్మికులను ఎవరైనా పనిలో పెట్టుకుంటే యాజమాన్యాలపై కఠ్యనమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై జి.శివానం దం విలేకరుల సమావేశంలో హెచ్చ రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ఓ ప్రైవే టు క్లాత్ స్టోర్ లో ఇద్దరు బాల కార్మి కులను పట్టుకున్నామని తెలిపారు. బాల కార్మికులను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమ న్నారు. తూప్రాన్ ఎస్ఐ జి.శివానందం ఆధ్వర్యంలో బాల కార్మిక అధికారులు టి.రాజు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రామయంపేట, మెదక్ పోలీస్ బృందం నుంచి ఎస్.శ్రీని వాస్ ఎస్ఐ, కె.మోహన్, ఎం.నర్సిం లు, రాజు కానిస్టేబు ల్‌లతో కూడిన పోలీసు బృందం తూప్రాన్ పట్టణం లోని పలు దుకాణాలలో బాలకా ర్మికులను పట్టుకోవ డానికి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. లేబర్ అధికారుల తనిఖీల్లో నిర్వహించడం తో ఓ ప్రైవేటు క్లాత్ స్టోర్‌లో బాల కార్మికులుగా పనిచేస్తున్న ముగ్గురు బాల కార్మికులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాల కార్మికులు ముగ్గురిని మెదక్ తరలించినట్లు తూప్రాన్ ఎస్ఐ.శివానందం తెలిపారు.

రోడ్డు భద్రతా నియమాలు.. మన మేలు కోసమే

- ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దీన్



నవతెలంగాణ-నార్సింగి

రోడ్డు భద్రతా నియమాలు మన భద్రత కోసమేనని, పాటిస్తే ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించ వచ్చని ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దీన్ అన్నారు. 33వ రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీడీ. ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక బస్ స్టాండ్, బీసీ హాస్టల్ ఆవరణలో నిర్వహించామని ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు, విద్యార్థులకు, ప్రజలకు వాహనాలు నడిపే సమయంలో పాటించ వలసిన నియమ నిబంధనలు, వాహన చట్టంపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కొద్ది పాటి నిర్లక్ష్యం వల్ల కుటుంబాలు రోడ్డున పడి పోతాయన్న విషయాన్ని ప్రజలు గ్రహించాలని కోరారు. మద్యం సేవించి, హెల్మెట్ ధరించకుండా వాహనం నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని, మద్యం సేవించి, హెల్మెట్ లేకుండా వాహనాన్ని నడిపితే కలిగే నష్టాల గురించి వివరించారు. వాహనదారుల తీసుకో వలసిన జాగ్రత్తలును వివరిస్తూ ఫోర్ వీలర్ నడిపే వ్యక్తులు విధిగా సీటు బెల్టు పెట్టుకోవాలని, అన్ని వాహన చోదకులు వేగ పరిమితులను అనుసరించాలని, రహదారి పరిస్థితులకు అనుగుణంగా నిర్ణీత వేగంతో వెళ్లాలన్నారు. వాహనం టైర్లు, బ్రేక్‌లు లైట్లను క్రమం తప్పకుండా తనిఖీ చేసుకోవాలని, అవసరమైన వాటిని మరమ్మత్తుల చేయించుకోవాలని సూచించారు. రోడ్డుపై ఇతర వాహన డ్రైవర్ల చర్యలను అంచనా వేసి చురుకుగా ప్రతి స్పందించడానికి ఏకాగ్రతతో ఉండాలని అన్నారు. డ్రైవింగ్‌లో చిన్న పొరపాటు పెద్ద నష్టా న్ని కలిగిస్తుందన్న విషయాన్ని గుర్తుంచు కోవాలని ఎస్ఐ చెప్పారు. హెడ్ కానిస్టేబుల్ యాదగిరి, స్టేషన్ సిబ్బందితో పాటు ఆటో డ్రైవర్లు, ప్రజలు పాల్గొన్నారు.

బతుకులు కష్టంగా ఉన్నాయి

- పస్తులు ఉండి పనులు చేస్తున్నాం
- అయ్యలారా ఆదుకోండి...?
- గ్రామాల్లో అస్తవ్యస్త పాలన
- సఫాయి కార్మికుల బతుకులు దుర్భరం
- మూడు నెలలుగా వేతనాలు లేక అవస్థలు
- మా బతుకులు మార్చాలి.. కార్మికుల ఆవేదన



నవతెలంగాణ-మెదక్

కష్టం చేసినా ఫలితం లేదు. మూడు నెలలుగా ఎదురుచూస్తున్నాము. ఇట్లా బతుకుడు ఎలా బతుకుడు తెలంగాణ పల్లెల్లోనా అన్నట్లుగా ఉన్నాయి. మా బతుకులు అంటున్నారు. సఫాయి కార్మికులు ఉదయం లేచింది. మొదలుకొని సాయంత్రం వరకు మురికిలో మునుగుతూ గ్రామం అంతా శుభ్రం చేస్తే వేతనాలు లేక అష్టకష్టాలు పడుతున్న ఆదుకునేవారు కరువయ్యారు. ఆదుకుని.. సకాలంలో చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పినా.. నేటికి వేతనాలు ఇవ్వక మూడు నెలలు గడుస్తుంది. తిండికి లేక పని చేస్తే అడుక్కొని తినాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి' అని పంచాయతీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూలి నాలీ చేసుకుని బతుకుతున్న తమకు ప్రతిరోజు పనులు మాత్రం చెబుతున్నారు. తప్ప కడుపు కోసం ఎవరు పట్టించుకోవడంలేదని ఫలితంగా పస్తులు ఉండి పనులు చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి అని కార్మికులుగోడు వెళ్లబోసుకుంటున్నారు. గ్రామంలో తాగునీటి ఇక్కట్లు పడుతున్న సింగిల్ ఫేస్ మోటార్లు కాలిపోవడం మూలంగా బడ్జెట్ లేక కార్యదర్శులు తమ సొంత డబ్బులను వచ్చింది పనులు చేయాల్సిన పరిస్థితులు ఉన్నాయి. రూ.లక్షలు అప్పులు చేసి గ్రామాలలో ప్రజలకు ఉన్న ఇబ్బందులను తొలగిస్తే ప్రభుత్వం తమకు నిధులు కేటాయించడం లేదని కార్యదర్శులు గొల్లుమంటున్నారు. వీధిదీపాలు ఏర్పాటు చేయడం, మూర్తి కాలువలు శుభ్రం చేయడం, వాటర్ మెన్లకు వేతనాలు లేక పనులు చేయడం లేదని ఫలితంగా గ్రామస్తులకు నిత్యం గొడవలు జరుగుతున్నాయని, గ్రామ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నిత్యం పనులు చెప్పంది తప్ప రావాల్సిన బిల్లులను సకాలంలోచెల్లించి పనులు చెప్తే బాగుంటుందని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఏటీఎంలో డబ్బులు డ్రా చేయిస్తానని చెప్పి మోసం చేసిన మోసగాళ్లు

- ఏటీఎం కార్డులు మార్చి రూ.42 వేల డ్రా చేసిన దుండగులు



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పట్టణ కేంద్రంలోని ఎస్బీఐ బ్యాంకు పక్కన ఉన్న ఏటీఎంలో నుంచి ఏటీఎం కార్డులు మార్పు చేసి రూ.42 వేలను డ్రా చేసి మోసం చేశారని చింతల శ్రీనివాస్ అనే వ్యక్తి తూప్రాన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా తూప్రాన్‌లోని ఎస్బీఐ బ్యాంకు పక్కన ఉన్న ఏటీఎంకు తూప్రాన్ మండలానికి చెందిన దాతర్ పల్లి గ్రామానికి చెందిన చింతల శ్రీనివాస్ చేరుకొని తన పంటకు సంబంధించిన రూ.42 వేల ఏటీఎం నుంచి డ్రా చేయుటకు వెళ్లాడు. ఏటీఎం నుంచి డబ్బులు డ్రా చేయుటకు చింతల శ్రీనివాస్ ప్రయత్నించగా డబ్బులు రానందున, తన ప్రక్కనే నిలబడి ఉన్న గుర్తు తెలియని వ్యక్తికి నా యొక్క అకౌంట్ డ్రా చేసి ఇవ్వాలని తన ఏటీఎం కార్డును అతనికి ఇచ్చాడు. అతను నా ఏటీఎం కార్డు తీసుకొని డబ్బులు తీస్తున్నట్లు నటించి, ఏటీఎం కార్డు పెట్టి డబ్బులు రావడంలేదని నన్ను నమ్మించి నాకు అతని వద్ద ఉన్న వేరే ఏటీఎం కార్డు ఇచ్చి వెళ్లిపోయాడు. తను ఏటీఎం కార్డు మార్పు చేసి వేరే ఏటీఎం కార్డు ఇచ్చినట్లుగా నేను గుర్తించలేకపోయానని, అతను ఇచ్చిన ఏటీఎం కార్డును తీసుకొని పట్టణంలోని మరొక ఏటీఎంలో డబ్బులు డ్రా చేయుటకు ప్రయత్నిం చాను. అప్పుడు అతను ఇచ్చిన ఏటీఎం కార్డు నాది కాదని, నేను మోసపోయానని తెలుసుకొని తూప్రాన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆ వెంటనే చింతల శ్రీనివాస్ అనే బాధితుడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తూప్రాన్ బ్రాంచ్‌లో తన అకౌంట్ నెంబర్ 20124109179 అకౌంట్ నెంబర్ గల డబ్బులను చెక్ చేసి చూశాను. అప్పుడు నా అకౌంట్‌లో నుంచి డబ్బులను విత్ డ్రా అయినట్లుగా, ఖాతాలో నుంచి డబ్బులు కట్ అయినట్టుగా తెలిసింది. దీంతో నేను గుర్తుతెలియని వ్యక్తి చేతిలో మోసపోయానని బాధితుడు లబోదిబోమని మొత్తుకుంటున్నాడు. నా ఏటీఎం కార్డును మార్పు చేసి గుర్తు తెలియని వ్యక్తి తనకు చెందిన ఏటీఎం కార్డు నాకు ఇచ్చి, నన్ను మోసం చేసి నా డబ్బులు డ్రా చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని తూప్రాన్ పోలీసులను బాధితుడు చింతల శ్రీనివాస్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తామని తూప్రాన్ ఎస్ఐ జి.శివానందం తెలిపారు.

మండలాలకు జూనియర్ కళాశాల మంజూరు చేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజినీకాంత్
- నూతన జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా నవీన్, అజయ్ కుమార్





నవతెలంగాణ-మెదక్

మెదక్ జిల్లాలో ఏర్పడిన కొత్త మండలాలకు జూనియర్ కళాశాలను వెంటనే మంజూరు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజినీకాంత్ మాట్లాడుతు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గురుకులాలలో నాణ్యమైన విద్యా అందడం లేదన్నారు. అలాగే స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలన్నారు. అలాగే జిల్లాలో ఉన్న మండలకు జునియర్ కళాశాలా మంజూరు చేయాలని కోరారు. మెదక్ జిల్లా 28వ మహా సభల సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షకార్యదర్శులు కాగా పల్లపు నవీన్ అజయ్ కుమార్ అలాగే జిల్లా ఓబీ సభ్యులు గా నవీన్ అజయ్ రాకేష్ జిల్లా కమిటీ సభ్యులు 11 మందిని ఎన్నుకోవడం జరిగింది. ఈ 28వ మహాసభల సందర్భంగా జిల్లా సమస్యల పై అనేక తీర్మానాలు నిర్ణయిం చెయ్యడం జరిగింది. ఈ జిల్లాలో విద్యార్థులు సమస్యల పై అనేక ఉద్యమాలు నిర్వహిస్తము అని అలాగే విద్యార్థి సమస్యలపై నిరంతరం పోరాటాల చేస్తామని ఈ మహాసభ సందర్భంగా నిర్ణయాలు చెయ్యడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్, మాజీ జిల్లా కార్యదర్శి బస్వరాజు, జిల్లా కమిటీ సభ్యులు జగన్, రాకేష్, సంతోష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్‌లో తూప్రాన్ విద్యార్థికి ద్వితీయ స్థానం

నవతెలంగాణ-తూప్రాన్

మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో తెలంగాణ సోషల్ స్టడీస్ టీచర్ ఫోరం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌లో రెసిడెన్షియల్ విభాగంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్‌కు సంబంధించిన ప్రశ్నపత్రాల సీల్డ్ కవర్‌ను మండల విద్యాధికారి నీలకంఠం చేతుల మీదుగా విడుదల చేశారు. తెలుగుమీడియం ప్రథమ స్థానం టి.సంజన నాగ్సాన్ పల్లి, ద్వితీయ స్థానం డి.విశాల్ జడ్పీహెచ్ఎస్ వెంకటయపల్లి, తృతీయ స్థానం జి.సుజాత జడ్పీహెచ్ఎస్ (బాలురు) నర్సాపూర్ విద్యార్థులు గెలుపొందగా, ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ స్థానం జి.మానస కల్వకుంట, ద్వితీయ స్థానం కె.అక్షయ్ జడ్పీహెచ్ఎస్ (బాలుర) తుప్రాన్, తృతీయ స్థానం బి.కావేరి జడ్పీహెచ్ఎస్ నస్కల్, రెసిడెన్సియల్ విభాగంలో ప్రథమ స్థానం ఎస్.దశరథ్ రెసిడెన్షియల్ పాఠశాల తూప్రాన్, ద్వితీయ స్థానం కావేరి టీజీఎంఎస్ శంకరంపేట్ ఆర్, తృతీయ సంజయ్ రామస్వామి ఎంజెపి హవేళిఘనపూర్, ప్రైవేట్ పాఠశాలల విభాగంలో ప్రథమ కె.సృజన గీత స్కూల్ చేగుంట, ద్వితీయ స్థానం సాయి కష్యప్ గీత స్కూల్ చేగుంట, తృతీయ స్థానం మహాలక్ష్మి శ్రీ కృష్ణ వేణి స్కూల్ చేగుంట విద్యార్థులు గెలుపొందారు. ఈ సందర్భంగా సోషల్ టాలెంట్ టెస్ట్‌లో విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు డిఈఓ రాధాకిషన్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన మెదక్ జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్ మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందించడానికి, పర్యావరణ పరిరక్షణకు, మంచి పౌరులకు తీర్చిదిద్దడానికి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఉపయోగపడే విధంగా బోధిస్తారని పేర్కొంటూ, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులను అభినందించారు. జిల్లాస్థాయిలో సోషల్ టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థి ఎస్.దశరథని, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులను తూప్రాన్ ఎంఈఓ పర్వతి సత్యనారాయణ, పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.



పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ బాధితులకు అందజేత



నవతెలంగాణ-దౌల్తాబాద్

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ సీఈఐఆర్ టెక్నాలజీతో మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని తిరిగి బాధితులకు అప్పగించడం జరిగిందని దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్ అన్నారు. ఆదివారం దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో బాధితులకు మొబైల్ ఫోన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దొమ్మాట గ్రామానికి చెందిన దేవిగారి బాబు, చెట్ల నర్సంపల్లి గ్రామానికి చెందిన వేమ శ్రీనివాస్ తమ మొబైల్ పోగొట్టుకున్నట్టు స్టేషన్ లో ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ అనే వెబ్సైట్లో ఫోన్ యొక్క ఐఎంఈఐ నెంబర్ ను ఎంటర్ చేసి, బ్లాక్ చేశారు. దొరికిన వ్యక్తుల నుంచి ఫోన్‌నులు స్వాధీనం చేసుకుని, పోగొట్టుకున్న బాధితులకి ఫోన్ అందజేయడం జరిగిందన్నారు. ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీసుల సేవల పట్ల ఫిర్యాదుదారులు సంతృప్తి వ్యక్తం చేస్తూ పోలీసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ బిఖ్యా నాయక్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సిద్దిపేట
4
సోమవారం | 06 జనవరి 2025 | www.navatelangana.com

రోడ్డు భద్రత, మాసోత్సవాలపై అవగాహన

-మర్కుక్ ఏఎస్ఐ రవీందర్



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ గ్రామంలో రోడ్డు భద్రత మాసోత్సవాలలో బాగంగా రోడ్డు భద్రత పై ఆదివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలను పాటించకుంటే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలు దాచిపెట్టిన వారిపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. మత్తు పదార్థాలు వాడుతున్న వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. గంజాయి రహిత మండలమే తమ లక్ష్యమన్నారు. ఎంతటి వారైన చట్టానికి లోబడి నడుచుకోవాలన్నారు. లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

అంబేద్కర్ యువజన సంఘం ఎన్నిక



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని లద్నూర్ గ్రామంలో ఆదివారం అంబేద్కర్ యువజన సంఘాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పులి ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులుగా పాకాల రజనీకాంత్, మల్లారపు రవి, ఇలిటస్ చిన్న రాజు, ప్రధాన కార్యదర్శిగా మానేపల్లి వినయ్ కుమార్, జాయింట్ కార్యదర్శి జీడికంటి ప్రభాకర్, కొమ్ము యాకూబ్, కోశాధికారి జీడికంటి చిన్న సుదర్శన్, ఆరుగురు కార్యవర్గ సభ్యులు, గౌరవ సలహాదారులతో యువజన సంఘాన్ని ఎన్నుకున్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని కూటిగల్ గ్రామానికి చెందిన మన్నె సిద్దయ్య, ఇటీవల మృతి చెందడంతో మృతుని కుటుంబాన్ని జనగామ ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి, ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మద్దూరు మాజీ జెడ్పీటీసీ జల్లి సిద్దయ్య, మామ మన్నె సిద్దయ్య, ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మంద యాదగిరి, వైస్ ఎంపీపీ మలిపెద్ది మల్లేశం, కూటిగల్ మాజీ సర్పంచ్ దోమ బాలామణి బాలకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు సత్తయ్య, నాయకులు ఉప్పలయ్య ,నారాయణ, సురేష్ ,నిమ్మా నాయక్, తదితరులు ఉన్నారు.

పద్మశాలీల అభివృద్ధికి తోడ్పడుతా..

-ఎమ్మెల్యే హరీశ్ రావు



నవతెలంగాణ-సిద్ధిపేట

పద్మశాలీల అభివృద్ధికి తాను తోడ్పాటుగా ఉంటానని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఆదివారం క్యాంప్ కార్యాలయంలో సిద్దిపేట జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు డాక్టర్ కస్తూరి సతీష్ ఆధ్వర్యంలో పద్మశాలి సంఘం క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బూర మల్లేశం, బిక్షపతి, శ్రీనివాస్, స్వామి, రాజనర్సు, గుండు భూపేష్, కాముని రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

అంతకపేటలో ముగ్గుల పోటీ



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం అంతకపేట గ్రామంలో పోచమ్మ గుడి ఆవరణలో ఆదివారం కార్యదర్శి సంజీవ్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కాశ బోయిన రవి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ పోటీలో మొత్తం 25 మంది పాల్గొనగా అద్భుతంగా ముగ్గు వేసిన మొదటి ఐదుగురికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సృజన్ కుమార్, నాయకులు శ్రీనివాస్, శైలేంద్ర రాజు, బండి అఖిల్, చల్లూరి జగదీష్, అంగన్వాడీలు, మహిళా సంఘాలు, పాల్గొన్నారు.

చాడ వెంకట్ రెడ్డిని కలిసిన టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి



నవతెలంగాణ-సిద్ధిపేట

పట్టణానికి వచ్చిన సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డిని మర్యాదపూర్వకంగా టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి జగ్గు మల్లారెడ్డి ఆదివారం కలిశారు. అనంతరం చాడ వెంకటరెడ్డిని ఎమ్మెల్సీ ఎన్నికలలో మీ తరపున మద్దతు తెలపాలని కోరగా, సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో మీరు విజయం సాధించాలని, మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, సీపీఐ నాయకులు సంపత్ కుమార్, చంద్రం, ఏఐఎస్ఎఫ్ఐ నాయకులు జేరిపోతుల జనార్ధన్, మధు తదితరులు పాల్గొన్నారు.

మెట్టు సాయికుమార్‌ను కలిసిన గౌటి రాజు



నవతెలంగాణ-సిద్ధిపేట

తెలంగాణ మత్స్య సహకార సంఘాల సమాఖ్య చైర్మెన్ మెట్టు సాయికుమార్‌ను హైదరాబాదులోని ఆయన కార్యాలయంలో సిద్ధిపేటకు చెందిన సినీ నటుడు, గంగపుత్ర చైతన్య సమితి జిల్లా కార్యదర్శి గౌటి రాజు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, సన్మానం చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో మత్స్యకారుల సంక్షేమం కోసం కార్యక్రమాలు నిర్వహించాలని, సహకార సంఘాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వ సహకారంతో పథకాల రూపొందించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



నవతెలంగాణ జగదేవపూర్

జగదేవపూర్ గ్రామానికి చెందిన తాటిపాముల కనకయ్య జగదేవపూర్ గ్రామంలో కేశిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ఫంక్షన్ హాల్ వద్ద శనివారం రాత్రి 9:30 నిమిషాల సమయంలో రోడ్డు పై నడుచుకుంటూ వెళ్తున్నాడు. కాగా కనకయ్య (60)ని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. వాహనం వెనక నుండి ఢీకొట్టగా, తలకి తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

పీకల్లోతు కష్టాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు ..!

- పనికి తగ్గ వేతనం కరువు
- ప్రతి ప్రభుత్వ పనుల్లో వీళ్ళే కీలకం
- ఇచ్చే తక్కువ జీతాలకైనా ఎదురుచూడాల్సిందేనా..?
- సంక్రాంతి వరకైనా వేతనాలు అందేనా..?



నవతెలంగాణ-అక్కన్నపేట

పని చేయించి ప్రభుత్వానికి ఎంతో పేరు తీసుకువచ్చిన వీళ్లను మాత్రం ప్రభుత్వం మరుస్తోంది. ఎంతో కష్టపడుతున్న పనికి తగ్గ వేతనాలు మాత్రం అందించడం లేదు. చాలీచాలని జీతాలతో జీవనం సాగిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల బాధలు అంతా ఇంతా కాదు. ముందుకు వెళితే నుయ్యి, వెనక్కి వెళ్తే గొయ్యి అన్నట్టుగా కక్కలేక మింగలేక ఎంతో మంది విధులు నిర్వహిస్తున్నారు. ఇచ్చే ఆ చిన్న జీతమైనా ప్రభుత్వాలు సమయానికి అందించకపోవడంతో, కుటుంబాలను పోషించలేక ఎంతో మంది ఫీల్డ్ అసిస్టెంట్లు అప్పుల పాలవుతున్నారు.. అలాంటి ఫీల్డ్ అసిస్టెంట్ల కష్టాలపై నవ తెలంగాణ స్పెషల్ ఫోకస్..

ఉదయం లేవగానే పలుగు, పారా, నెత్తిన పెట్టుకొని గ్రామస్తులంతా ఉపాధి హామీ పనికి వెళుతూ ఉంటారు. అలాంటి ఈ పథకం ద్వారా పేదలకు చేయూతను అందించాలనే ఉద్దేశంతో సర్కార్ ఉపాధి హామీ పనిని చాలా అట్టహాసంగా నిర్వహిస్తోంది. దీనికోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తూ ఎంతోమంది పేదల జీవితాల్లో వెలుగులు నింపుతోంది. అలాంటి ఉపాధి హామీ పనిని ఎల్లవేళలా పర్యవేక్షిస్తూ, సక్రమంగా నడిపిస్తూ ప్రజలతో మమేకమై ఉంటారు ఫీల్డ్ అసిస్టెంట్లు.



పూర్తి వివరాల్లోకి వెళ్తే

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 7600 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు. ఇందులో మెదక్ జిల్లాలో 1200, సిద్దిపేట జిల్లాలో 344, అక్కన్నపేట మండలంలో 18 మంది ఫీల్డ్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్నారు. అలాంటి వీరు ఉదయం లేచినప్పటి నుంచి సాయంత్రం దాకా ఏదో ఒక ప్రభుత్వ పనిలో నిమగ్నమై పనిచేస్తూనే ఉంటారు. అంతేకాదు కాంగ్రెస్ సర్కారు వచ్చినప్పటి నుంచి ప్రతి సర్వేలో ఫీల్డ్ అసిస్టెంట్లను భాగం చేస్తూ పనిచేయిస్తూనే ఉంది. ఓవైపు ఉపాధి హామీ పని నడిపిస్తూనే, మరోవైపు ఈ పనులు చేస్తూ గ్రామాల్లో ఎన్నో ఇబ్బందులు పడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్ల జీతాల విషయంలో ప్రభుత్వాలు అలసత్వం వహిస్తున్నాయి. చాలీచాలని జీతాలతో బ్రతుకు వెళ్లదీస్తున్న వారికి ఇచ్చే జీతాలు అయినా సరైన సమయానికి ఇవ్వకపోవడంతో అనేక ఇబ్బందుల పాలవుతున్నారు.

డిమాండ్స్:

1. 19 ఏళ్లుగా పనిచేస్తున్న పేస్కేల్ లేదు
2. హెల్త్ కార్డులు అందించాలి.
3. ఉద్యోగ భద్రత కల్పించాలి
4. 4779 పని దినాల సర్క్యులర్ రద్దుపరిచి లిస్టు 3 ద్వారా ఉద్యోగాలు కోల్పోయిన వారిని విధుల్లోకి తీసుకోవాలి.
5. చనిపోయిన ఫీల్డ్ అసిస్టెంట్ల స్థానాల్లో వారి కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి.
6. కొత్త గ్రామపంచాయతీలో ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించాలి.

-పనులు ఎక్కువ వేతనం తక్కువ:

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు పనులు కల్పిస్తూ ప్రభుత్వానికి ఎంతో బాసటగా ఉంటున్నారు. ప్రతి గ్రామంలో పల్లె ప్రకృతి వనాలు, ఇంకుడు గుంతల నిర్మాణాలు, స్మశానవాటికలు, మరుగుదొడ్లు, రైతు వేదికలు, క్రీడా ప్రాంగణాలు, సీసీ రోడ్లు, నర్సరీలు, పండ్ల తోటలు, పశువుల పాకలు, కూరగాయల తోటలు, బావుల తవ్వకాలు, కల్లాల నిర్మాణాల్లో ఇలా ఎన్నో పనులలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఈ విధంగా తెలంగాణ రాష్ట్రంలో వీళ్ళు చేసిన కష్టానికి ఎన్నోసార్లు జాతీయస్థాయిలో అవార్డులు కూడా వచ్చాయి. ఈ విధంగా ప్రభుత్వానికి బాసటగా ఉండే ఫీల్డ్ అసిస్టెంట్ల కష్టాన్ని వాడుకొని వాళ్లకి ఇచ్చే బెనిఫిట్స్ ఇవ్వకుండా ప్రభుత్వాలు తాత్సారం వహిస్తున్నాయి. వారి డిమాండ్లను నెరవేర్చకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాయి.

అప్పుల పాలయ్యాం...



ఉదయం లేచినప్పటి నుంచి పనిలోనే నిమగ్నమై ఉంటాం. ప్రమాదాలు జరిగిన మాకు భరోసా లేదు. ఇప్పటికీ ఎంతోమంది ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రమాదాల బారిన పడ్డారు. చాలామంది అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. అయినా ఏ రోజు కూడా విధుల్లోకి వెళ్లకుండా ఉండడం లేదు. ఇంత పని చేస్తున్న సమయానికి జీతాలు రాకపోవడంతో అప్పుల పాలవుతున్నాం. దయచేసి మా బాధలు సర్కార్ గ్రహించాలి.

-చుంచు పరంధాములు,
-ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అక్కన్నపేట మండల అధ్యక్షుడు.

జీతాలు లేవు.. ఇబ్బంది అవుతుంది



అహర్నిశలు కష్టపడుతున్న మాకు గుర్తింపు లేదు. చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్నాం. ఉదయం లేవగానే గ్రామంలో తిరిగి ఎంతోమందికి ఉపాధి హామీ పథకం ద్వారా పను కల్పిస్తున్నాం. పారదర్శకంగా పనిచేస్తున్న మమ్మల్ని ప్రభుత్వం గుర్తించడం లేదు. మా డిమాండ్స్ నెరవేర్చి మాకు గుర్తింపునివ్వండి .

-గజ్ బింకర్ శ్రీనివాస్,
ఫీల్డ్ అసిస్టెంట్ల ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు.

కష్టం పెద్దది.. జీతం చిన్నది



ఉదయం లేవగానే పని కోసం వచ్చే వారిని కలుస్తాం. పని అయిపోగానే ఏదో ఒక సర్వే పేరుతో మమ్మల్ని సర్కారు వారు ఉపయోగించుకుంటున్నారు. ఇంత కష్టపడినా చాలీచాల ని జీతమే..అది కూడా సమయానికి రాదు. రెండు నెలల నుంచి జీతాలు రావట్లేదు.. సంక్రాంతి పండుగ వరకైనా జీతాలు వేయండి సార్.

-కుందన రాధిక,
ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అక్కన్నపేట మండలం ఉపాధ్యక్షురాలు

అబాకస్‌తో విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుంది

- విశ్వం అబాకస్ అండ్ వేదిక్ మాథ్స్ జిల్లా స్థాయి పోటీలు
- హాజరైన కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ



నవతెలంగాణ-సిద్ధిపేట అర్బన్.

అబాకస్ నేర్చుకోవడం వలన పిల్లలలో సృజనాత్మకత శక్తి జ్ఞాపకశక్తి పెరిగి మ్యాథ్స్ అంటే భయం పోతుందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ అన్నారు. విశ్వం అబాకస్, వేదిక్ మ్యాథ్స్ ఆధ్వర్యంలో ఆదివారం సిద్దిపేటలో జిల్లా స్థాయి పోటీలను నిర్వహించారు. జిల్లా నుంచి 35 పాఠశాలల నుంచి సుమారు 400 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హరికృష్ణ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమం పిల్లలలో భయం పోగొట్టి వారి జ్ఞాపకశక్తిని వెలుగు తీయడానికి ఎంతో ఉపయోగపడుతుందని తల్లిదండ్రులు పిల్లలు ఇట్టి అవకాశాన్ని వినియోగించ ుకోవాలన్నారు. విద్యార్థులను ప్రోత్సహించి ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. ప్రథమ, ద్వితీయ బహుమతుల్లో 30 మంది పిల్లలు విజేతలుగా ఎంపిక అయ్యారని మీరు ఫిబ్రవరి 2న జరిగే స్టేట్ లెవెల్‌లో పాల్గొంటారని ఎడ్యుకేషన్ టెక్ రీజనల్ హెడ్ వినాయక్ తెలిపారు. కార్యక్రమంలో విశ్వం టీం లక్ష్మి, నారాయణ, మహేష్, రాహుల్ , శివ, సాయి, స్రవంతి, లక్ష్మి నరసయ్య, సురేందర్, సాగర్, ఉమారాణి, కిషోర్, విద్యార్థులు ,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

యూపీఎస్ వద్దు ఓపీఎస్ ముద్దు

- సీపీఎస్ యూనియన్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మల్లికార్జున్



నవతెలంగాణ-గజ్వేల్

పాత పెన్షన్ ఉద్యమ నేపథ్యంలో కేంద్రం ఉద్యోగుల మీద యూపీఎస్ పేరుతో ప్రభుత్వం కొత్త నాటకానికి తెర లేపిందని సీపీస్ సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మల్లికార్జున్ మండిప డ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ అంతానికి సంఘం ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని, చట్ట సభల్లో సీపీఎస్ ఉద్యోగుల గొంతుక వినిపించాలంటే . టీఎస్ సీపీఎస్ఈయూ నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దీంతో ఉద్యమ కార్యాచరణలో భాగంగానే ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఇన్నారెడ్డిని ప్రకటించడం జరిగిందన్నారు. ఈ ఎన్నికల్లో సీపీఎస్ అభ్యర్థి గెలుపు ద్వారా సీపీఎస్ రద్దుకు మరో ముందడుగు పడ్డట్లే అని చెప్పారు. ఇటీవల కేంద్ర మంత్రి వర్గం యూపీఎస్ విధానంను ఆమోదం తెలపిందని, ఏప్రిల్/ 1 /2025. నుంచి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు అమలు చేయనున్న ఏకీకృత పెన్షన్ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఈ ఏకీకృత పెన్షన్ విధానం అనేది కేవలం ఉద్యోగులను మోసగించి, కార్పొరేట్ల కడుపు నింపడానికి వచ్చింది తప్ప ఉద్యోగి కుటుంబానికి సామాజిక భద్రత చేకూర్చే పథకం కాదని దీన్ని తీవ్రంగా ప్రతిఘటించాల్సిన సమయం ఆసన్నమైనదని తెలిపారు. ఎమ్మెల్సీ అభ్యర్థి తిరుమల రెడ్డి ఇన్నారెడ్డి ని ఎమ్మెల్సీ గా గెలిపించి చట్ట సభల్లో కి పంపిచినట్లయితే ఈపీఎస్ రద్దు కోసం శక్తివంచన లేకుండా కృషి చేయడంతో పాటు మోడల్ స్కూల్ కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలను ఖచ్చితంగా పరిష్కరిస్తామన్నారు.

పదవుల కోసం కాదు... జాతి కోసం పోరాటం

- పదవులు, ఫైసల్ వర్గీకరణ అడ్డుకుంటున్నాయి
- నోటి కాడికి వచ్చిన అన్నంను లాగుతున్న రాజకీయం
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ



నవతెలంగాణ-గజ్వేల్

పదవుల కోసం తాను ఏనాడు ఆరాట పడలేదని జాతి బాగుకోసం పోరాటం సాగిస్తానని తన కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు పార్టీ కండువాలు వేసుకునే ప్రసక్తి లేదని జాతి కోసమే తన ప్రాణం త్యాగం చేస్తానని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ అన్నారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్లో జరిగే మహా గర్జన విజయవంతం చేసేందుకు గజ్వేల్ నియోజకవర్గ ఆత్మీయ సమావేశాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహా గర్జనకు లక్ష డప్పులు కదిలి రావాలని పిలుపునిచ్చారు. 30 ఏండ్ల సుదీర్ఘ ఎమ్మార్పీఎస్ పోరాటంలో తనకు ఎమ్మెల్సీ, ఎంపీ పదవులు ఇస్తామన్న నాయకులు ఉన్నారని కానీ తన జాతి కోసం బాగుకోసం మాదిగల బిడ్డల కోసం కండువా మారవలేదని అన్నారు. మాదిగ జాతికి వస్తున్న హక్కులను డబ్బు, పదవులు ఉన్నవారు అడ్డుకుంటున్నారని ఆవేదన చెందారు. ఆర్థికంగా ,సామాజికంగా, రాజకీయంగా బలంగా ఉన్న మాలలు తమ పోరాటాన్ని తమ విజయాలను అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మార్పీఎస్ వర్గీకరణకు అనుకూలంగా ఉన్నప్పటికీ కొన్ని రాజకీయ శక్తులు అడ్డుపడుతున్నాయన్నారు. ఎవరు అడ్డపడ్డ వర్గీకరణ ఆగేది లేదన్నారు. దీని కోరకు ప్రతి ఇంటి నుండి డప్పు వేసుకొని లక్ష మంది ఫిబ్రవరి 7న కదిలి రావాలని పిలుపునిచ్చారు. మాదిగ జాతి కోసం అన్ని పార్టీల నాయకులను కలిసి వినతిపత్రం ఇచ్చామని అయినప్పటికీ ఉమ్మడి రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాజశేఖర్ రెడ్డి అనుకూలమైనప్పటికీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం తాను చేసే ఉద్యమానికి ఓర్వలేక జైల్లో పెట్టించిందన్నారు. ప్రొఫెసర్ కాసిం మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వర్గీకరణ సాధించి తీరుతామని అన్ని సామాజిక వర్గాలను కూడగట్టుతున్నామని అన్నారు. మాదిగ ఉప కులాలకు ఉద్యోగంగా రాజకీయంగా నష్టం జరుగుతుందని అనుకూలమైన సమయంలో కొందరు రాజకీయంగా ఆర్థికంగా ఉండి అడ్డుకుంటున్నారని ఆయన ఆవేదన చెందారు. ప్రజా కళాకారుడు ఏ ఊరు సోమన్న మాట్లాడారు. అంతకుముందు స్థానిక ఇందిరాపార్క్ చౌరస్తా నుంచి పీఎస్ఆర్ గార్డెన్ వరకు డప్పు చప్పట్లతో ర్యాలీ పెద్ద ఎత్తున సమావేశం మందిరంకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పంగ మల్లేశం, ఎమ్మార్పీఎస్ నాయకులు చేభర్తి యాదగిరి, మైస రాములు, పొన్నాల కుమార్, బండారు మహేష్, కృష్ణమూర్తి, జాలని యాదగిరి, బెల్లి శ్యామల, యాదగిరి, కుమార్ తదితరులు పాల్గొన్నారు

వాటర్ ట్యాంక్ పైపు లీకేజీ.. వృధాగా నీరు



నవతెలంగాణ-రాయపోల్

మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలోని మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ పైపు లీకేజీ అవుతూ మిషన్ భగీరథ నీరు వృధాగా పోతున్నాయి. గత కొద్ది రోజుల నుంచి నీరు లీకేజీ అవుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం వలన కాలనీవాసులకు నీటి ఎద్దడి తలెత్తుతుంది. వాటర్ ట్యాంక్ పక్కనే ఉన్న రోడ్డుపై నీరు మొత్తం నిల్వ ఉండడంతో ఆ మార్గంలో ప్రజలు వెళ్లడానికి నానా అవస్థలు పడుతున్నారు. ఈ ట్యాంకు ద్వారా ఎస్సీ కాలనీ ప్రజలకు నీరు సరఫరా అవుతుంది. ప్రతిరోజు ట్యాంక్ లీకేజీలు నీటి సరఫరా ఎప్పుడు వస్తుందో ఎప్పుడు బంద్ అవుతుందో కూడా తెలియని పరిస్థితులలో వాటర్ మ్యాన్ ఉండటం వల్ల రోజు ప్రజలు సమయానికి నీళ్లు రాక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్య చాలా రోజుల నుంచి ఎదురవుతున్నప్పటికీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పరిష్కరించడం లేదు. ఆదివారం ఉదయం నుంచి ట్యాంకులో ఉన్న నీరు మొత్తం లీకేజీ వల్ల ఖాళీ అయిపోయాయి. ప్రస్తుతం వాటర్ ట్యాంకులో నీళ్ల నిలువ ఉండడం లేదు. సోమవారం ఉదయం నల్లాల ద్వారా నీళ్ల వస్తాయో రావోని ఎస్సీ కాలనీ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఈ సమస్యను పరిష్కరించాలని ఎస్సీ కాలనీ ప్రజలు వాపోతున్నారు.

మాజీ మంత్రి కేటీఆర్‌ను కలసిన బీఆర్ఎస్ నాయకులు







నవతెలంగాణ-మర్కుక్

మాజీ మంత్రి కేటీఆర్‌ను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రముఖ వ్యాపారవేత్త చెప్యాల మేఘనరాణి-రాజేశ్వరరావు (రాజు రావు) ప్రశాంత్ రావుతో హైదరాబాదులోని ఆయన నివాసంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి పూల గుచ్చాన్ని శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ మంత్రి కేటీఆర్ బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాద్యక్షులు మ్యాకల కనకయ్య, మర్కుక్ మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ హైదరాబాదులోని ఆయన నివాసంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి పూల గుచ్చాన్ని శుభాకాంక్షలు తెలియజేశారు. వారి వెంట ధర్మారం మాజీ సర్పంచ్ పిట్టల రాజు, నాయకులు మురళి కృష్ణ, తదితరులున్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి నిధులు

- కాంగ్రెస్ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ



నవతెలంగాణ-సిద్ధిపేట

సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధి కి రూ.5 కోట్ల 10 లక్షలు కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిదని సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ తెలిపారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎల్లపుడు సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధి కి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, సిద్దిపేట అసెంబ్లీ పరిధిలోని గ్రామాలలో అభివృద్ధికి గానూ ఆ నిధులు కేటాయించారని తెలిపారు. ఒక్క ఏడాదిలోనే అభివృద్ధి పనులకు సుమారు రూ.16 కోట్లు కేటాయించిందన్నారు. సిద్దిపేట అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని, అభివృద్దే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం అని, ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, ప్రజలకు మంచి చెయ్యాలని ఆలోచిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ముత్యాల బుచ్చి రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు మంద పండు, డీసీసీ ప్రధాన కార్యదర్శి రాజవీర్, నారాయణ రావు పేట అధ్యక్షులు బర్మ రామచంద్రం, రూరల్ మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మెన్



నవతెలంగాణ-మిరుదొడ్డి

బాధిత కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి అండగా ఉంటానాని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని భూంపల్లి గ్రామంలో ఇటీవలే మరణించిన కుర్మా భరతవ్వ, సుక్క ఎల్లవ్వ కుటుంబాలను పరామర్శించి, రూ.5వేల చొప్పున ఇరు కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశానన్నారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న కథల మల్లయ్యని పరామర్శించి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ ఉప సర్పంచ్ వడ్ల ప్రభాకర్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు అయితం శ్రీనివాస్, నందాల కిషన్ కుర్మా మహేష్, కథల పర్శరాములు, పలువురు ఉన్నారు.

నవతెలంగాణ 5
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం | 06 జనవరి 2025 | www.navatelangana.com

డాక్టర్ స్వామిని అభినందించిన హరీశ్‌రావు

నవతెలంగాణ-సిద్ధిపేట

రాష్ట్ర డెంటల్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికైన డాక్టర్ స్వామికి శుభాకాంక్షలు తెలిపి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అభినందించారు. అదేవిధంగా ఇటీవల రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో చిన్నకోడూరు మండలం మెట్టుపల్లి గ్రామానికి చెందిన సింగిరెడ్డి సిరిచందన షాట్ పుట్ విభాగంలో కాంస్య పథకం అందుకున్న సందర్భంగా అభినందించారు. పట్టణంలోని గణేష్ నగర్ ప్రసన్నంజనేయ స్వామి ఆలయంలో ధనుర్మాసం పురస్కరించుకొని, ఈ నెల 12న జరిగే గోదా కళ్యాణం కు రావాల్సిందిగా ఆలయ నిర్వాహకులు హరీశ్ రావుకి ఆహ్వానం పలికారు.



సుందరకాండ పుస్తకావిష్కరణ

నవతెలంగాణ-సిద్దిపేట



ఈనెల 7న సుందరకాండ పుస్తక ఆవిష్కరణ ఉంటుందని పుస్తక సంపాదకులు పెందోట వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం ఉదయం పుస్తక ఆవిష్కరణ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు కొత్వాల్ చంద్రం నాయి హాజరవుతున్నారని తెలిపారు. సుందరకాండ సత్యనారాయణ గత 30 సంవత్సరాలుగా సుందరాకాండం గానం చేస్తున్నారని, అతను రాసిన పుస్తకాన్ని 7న ఆవిష్కరిస్తున్నామని, సాహితీవేత్తలు హాజరు కావాలని కోరారు.

పీహెచ్‌డీ విద్యార్థిని కోల్పోవడం చాలా బాధాకరం

-మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్‌రావు



నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

మండల పరిధిలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన ఉస్మానియా యూనివర్సిటీ పీహెచ్‌డీ విద్యార్థి దేవ దాస్ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా వారి కుటుంబాన్ని శనివారం మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు పరామర్శించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత చదువు చదివి ఉన్నత స్థాయి ఎదిగే యువ వయస్సులో చనిపోవడం చాలా బాధాకరమని అన్నారు. వారి కుటుంబాన్ని ఓదార్చి అధైర్య పడుద్దని అన్ని విధాలుగా ఆదుకుంటానని భరోసా ఇచ్చారు.

హరికృష్ణను కలిసిన ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ హరీష్

నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్



కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్‌గా నారాయణరావుపేట మండలం గుర్రాలగొంది గ్రామానికి చెందిన ఎర్ర హరీష్‌ను నియమించగా, ఆదివారం కాంగ్రెస్ క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గం ఇంచార్జి పూజల హరికృష్ణ ను ఆయన కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమం లో సిద్దిపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు మంద పాండు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా సెక్రటరీ వెంకట్ రెడ్డి, నారాయణ రావుపేట మండల అధ్యక్షులు బర్మా రాంచంద్రం, జిల్లా సెక్రటరీ రాజువీర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ పేరుతో మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

ప్రేమ పేరుతో మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సిద్దిపేట రూరల్ మండలం తోర్నాల గ్రామానికి చెందిన ఓ యువతి ఆదివారం సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు రూరల్ ఎస్సై అపూర్వ రెడ్డి తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం చిన్నకోడూరు మండలం మల్లారం గ్రామానికి చెందిన నిఖిల్ రెడ్డి అనే యువకుడు ఐదేండ్ల నుండి సదరు యువతని ప్రేమ పేరుతో దగ్గరగా చేసుకుని, ఆమెను పెళ్లి చేసుకుంటానని నమ్మించి శారీరకంగా కలిశాడని, రెండుసార్లు ప్రెగ్నెన్సీ రాగా, బలవంతంగా తీసివేయించాడని, శారీరకంగా కలిసిన సమయంలో, అమ్మాయి కి సంభందించిన కొన్ని న్యూడ్ ఫోటోలను తీసి, గత నాలుగేండ్లుగా ఆ ఫోటోలను చూపిస్తూ తనతో కలవకపోతే ఫోటోలను ఇంటర్నెట్లో పెడతారని భయపెడుతూ పలుమార్లు బలవంతంగా శారీరకంగా కలిసినట్లు తెలిపారు. కాగా ఇటీవల కాలంలో ఆ యువకుడికి మరో యువతీతో ఎంగేజ్మెంట్ జరగడంతో అతను తన పెళ్లికి అడ్డు రావద్దని తాను వేరే వివాహం చేసుకుంటున్నానని, ఈ అమ్మాయితో చెప్పడంతో ఆమె రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

10న వైకుంఠ ఏకాదశి ఉత్సవం

నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్



మండలం పరిధిలోని పుల్లూరు బండ స్వయంభూ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రంలో ఈ నెల 10న వైకుంఠ ఏకాదశి రోజున వైకుంఠ ఏకాదశి ఉత్సవం ఉత్తర ద్వార దర్శన ఉత్సవం జరుగుతుందని దేవాలయం వంశపారంపర్య అర్చకులు కలకుంట్ల రంగాచార్య పొడిచేటి శ్రీనివాసా చారి పుల్లూరు బండ దేవస్థాన కమిటీ చైర్మెన్ కనకయ్య గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయం వద్ద ఆదివారం కార్యక్రమ ఆహ్వాన పత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వంశపారంపర్య అర్చకులు కల్వకుంట్ల రంగాచార్య, దేవస్థాన కమిటీ చైర్మెన్ పుల్లూరు కనకయ్య మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ శుక్రవారం పుల్లూరు లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవం వైభవంగా జరుగుతుందని తెలిపారు. పుష్య మాసంలో వచ్చే శుక్లపక్ష ఏకాదశి ఎంతో పవిత్రమైనదని తెలిపారు. కలియుగంలో ఈ రోజున భక్తులందరికీ కూడా ఉత్తర ద్వారం గుండా దర్శనం ఇవ్వడం జరుగుతోంది. వచ్చే శుక్రవారం ఉదయం నాలుగు గంటలకు శ్రీ స్వయంభు లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు అభిషేకము, అలంకరణ జరుగుతాయని తెలిపారు. వైకుంఠ ఏకాదశి రోజున జరిగే ఉత్సవంలో, ఉత్తర ద్వార దర్శన మహోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు. ఉత్సవానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి రాములు తాజా మాజీ సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్, కోడూరి శ్రీనివాస్, సుధాకర్ ముదిరాజ్, శ్రీకాంత్, బాలు పాల్గొన్నారు.

న్యూస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి


నవతెలంగాణ-సిద్ధిపేట

నవజీవన్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ(న్యూస్) ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు పట్టణంలోని బీజేఆర్ భవన్ లో నిర్వహించినట్లు న్యూస్ అధ్యక్షులు మొలుగు బాలరాజు తెలిపారు. మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. అతిథులుగా హాజరైన డాక్టర్ మాధవి, ఎంఈఓ పుష్పవేణి మాట్లాడుతూ మహనీయుల త్యాగాలను మరువద్దని, వారి త్యాగాల ఫలితంగానే ఈరోజు మనము సుఖవంతమైన జీవితాన్ని అనుభవిస్తున్నామని, మహిళా ఉద్యోగులను సన్మానించడం ఎంతో అభినందనీయమని న్యూస్ సభ్యులను అభినందించారు. నేటి సమాజంలో వివక్షత అనేక రూపాలలో ఉందని, దానిని ఎదుర్కోవడానికి చదువు ఒక్కటే ముఖ్యమైన మార్గమని పేర్కొన్నారు. సమాజంలోని రుగ్మతలను రూపుమాపడానికి సావిత్రిబాయి పూలే ఆ రోజుల్లో ఎంతో ధైర్యంగా సమాజాభివృద్ధికి పాటుపడిందని, నేటి మహిళలు కూడా అన్ని రంగాలలో రాణించి, సమాజాన్ని చైతన్య పరచడంలో ముందుండాలని పిలుపునిచ్చారు. బాలరాజు మాట్లాడుతూ న్యూస్ కార్యక్రమాలను వివరిస్తూ, న్యూస్ అవార్డ్స్‌తో పాటు, మహిళా ఉద్యోగులను సన్మానించడం తమ కర్తవ్యంగా భావిస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని సమాజ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. మహాత్మ జ్యోతిబాపూలే బాటలో నడుస్తూ, సావిత్రిబాయి పూలే సమాజానికి సేవ చేసిన విధంగానే నేటి మహిళలు కూడా సమాజాభివృద్ధికి నడుం బిగించాలని, మూఢనమ్మకాలను నిర్మూలించి, శాస్త్రీయ సమాజ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ప్రధాన కార్యదర్శి స్వామి మాట్లాడుతూ వారి స్ఫూర్తితో ఈ సమాజానికి బాబాసాహెబ్ అంబేద్కర్ లాంటి గొప్ప మహానుభావులు వచ్చారని, వారు అసమానతలను రూపుమాపడానికి ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యూస్ సభ్యులు పద్మ, యాదమ్మ ఎస్.కనకయ్య, పి. రాజయ్య, బి. శివయ్య, గంగాధర్, లింగం, కే.మల్లేశం, కే. రవి, ఎం. యాదగిరి, బి. రవి, యాదగిరి, కే. బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.



గతంలో మంజూరైన పనులు రద్దు చేసిన ప్రభుత్వం

- కొత్తవి తెచ్చింది లేదు..పాతవి ఆపారు.
- సిద్దిపేట ప్రజల పై ఎందుకు ఇంత వివక్ష..
- దీనిపై సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు ఎందుకు నోరు మెదపరు
- పనులు జరిగే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలి పెట్టె ప్రసక్తే లేదు
- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు



నవతెలంగాణ-నంగునూరు

కాంగ్రెస్ వచ్చిన ఏడాదిలో ఎగవేతలు కోతలు తప్ప పాలనపై పట్టు లేదని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో నంగునూరు మండలం యువజన విభాగం నాయకులతో హరీశ్ రావు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కాంగ్రెస్ వచ్చిన ఏడాదిలో మాటలు కోటలు.. చేతల్లో ఎగవేతలు కోతలన్నారు. మాయ మాటలు చెప్పి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట ప్రజలపై కక్ష సాదిస్తుందని, ప్రగతి పరలుగులు పెట్టిన సిద్దిపేట ప్రగతి నివేదన నాటి మాట అయితే ప్రగతి ఆవేదనగా మార్చిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం లో మంజూరు అయిన పనులు రద్దు చేయడం, మధ్యలో పనులు ఆపడం సిద్దిపేట ప్రజల పట్ల కక్ష సాదించడం ఎందుకు అని ప్రశ్నించారు. శిల్పారామం. రంగనాయక సాగర్ టూరిజం, ఆసుపత్రి,రోడ్లు ఇతర ఎన్నో పనులు అర్ధాంతరంగా అపారు. కొత్తవి ఇవ్వక పొగ పాతవి ఆపడం ఎంత వరకు సమంజసం అని అగ్రహం వ్యక్తం చేశారు. ఇదేనా ని ఏడాది పాలన.. ఇదేనా కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన.. సిద్దిపేట కాంగ్రెస్ పార్టీకి ప్రజా ప్రయోజనాలు పట్టవా... ఏడాదిలో సిద్దిపేట కు ఒక్క మంచి పని చేశారో కాంగ్రెస్ నాయకులు చెప్పాలి. రద్దు చేసిన పనుల పై మీ వైఖరి ఏంటో చెప్పాలని, నిధులు రాక.. పనులు కాక సిద్దిపేటను అభివృద్ధి నోచుకోక ప్రజలపై ఎందుకు ఇంత కక్ష అని మండిపడ్డారు.

సిద్దిపేట ప్రజల కొరకు అభివృద్ధి పనులు జరిగే వరకు పోరాటం చేస్తా..

అభివృద్ధి కొనసాగించే వరకు, రద్దు చేసిన పనులు ప్రారంభం అయ్యే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలి పెట్టనన్నారు. యువత దే భవిష్యత్ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాల పై ప్రజల్లో కి తీసుకెళ్లి బాధ్యత యువత దే.నంగునూరు మండలంలో గత పదేళ్లలో ఎంతో అభివృద్ధి జరిగిందని. ఎటు చేసిన నాల్గు వరుసల రహదారులు, విద్య, వైద్యం అన్నింటిలో అభివృద్ధి సాధించుకున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నదని ఇది ప్రజల్లోకి తీసుకుళ్లెడంలో యువత క్రియాశీల పాత్ర ఉండాలన్నారు.

నెల గడుస్తున్న పూర్తికాని కాలువ పనులు..

- ప్రమాదం జరిగితెనే పట్టించుకుంటారా ..?

నవతెలంగాణ-కోహెడ

మండలంలోని బస్వాపూర్ గ్రామ అంబేద్కర్ చౌరస్తా సమీపంలో మురికి కాల్వ సరఫరాకు తీసిన కాలువ నెల రోజులు గడుస్తున్న మట్టిని పూడ్చకపోవడంతో గ్రామస్థులు, వాహనచోదకులు ఇబ్బందులను ఎదుర్కోంటున్నారు. మెదక్ నుంచి ఎల్కతూర్తి వరకు గత రెండు ఏండ్లుగా కొనసాగుతున్న జాతీయ రహదారి పనుల నేపథ్యంలో బస్వాపూర్ గ్రామ అంబేద్కర్ చౌరస్తా ప్రధాన రోడ్డు పక్కన కాలువ తీసి వదిలేశారు. రోడ్డుకు ఇరువైపుల మురికి కాల్వల నిర్మాణ పనులు ఆలస్యంగా జరుగుతున్నాయని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఈ నెల 29న సింగరాయ జాతర జరగనుంది. ఈ ఒక్కరోజు జాతరకు లక్షలాదిగా భక్తులు ఇదే మార్గం గుండా జాతరకు వెళ్తుంటారు. జాతర సమయం దగ్గరపడుతుండడంతో ప్రమాదం జరిగితెనే పట్టించుకుంటారా..? అంటూ పలువురు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు చొరవ తీసుకొని పనులు త్వరగా పూర్తి చేయాలని గ్రామస్థులు, మండల ప్రజలు కోరుకుంటున్నారు.



పిల్లలు బాల కవులుగా మారడానికి మార్గ నిర్దేశం చేయాలి

- డాక్టర్ కాసర్ల నరేష్

నవతెలంగాణ-సిద్ధిపేట



పెందోట బాల సాహిత్య పీఠం చేస్తున్న బాల సాహిత్య కార్యక్రమాలు పిల్లలకి ఎంతో స్ఫూర్తినిస్తున్నాయని, పిల్లలు బాలకవులుగా మారడానికి మనమందరం మార్గ నిర్దేశం చేయాలని డాక్టర్ కాసర్ల నరేష్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో పెందోట బాల సాహిత్య పీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన బాల కవులకు సర్టిఫికెట్లను సంస్థ అధ్యక్షులు పెందోట వెంకటేశ్వర్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలను బాల కవులుగా, బాల రచయితలుగా తయారు చేసే విధంగా స్ఫూర్తిగా ఉందన్నారు. ఎర్రోజు వెంకటేశ్వర్లు, బైతి దుర్గయ్యలు బాల కవితా పుష్పాలు, బాల కవితా కుసుమాలు, బాల కవిత సంకలనాలు పుస్తకావిష్కరణ చేసి, ఆ పుస్తకాల గురించి, ఈ కవితలు రేపటికీ సోపానాలు అని అన్నారు. పెందోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పిల్లలు రేపటి తరానికి కాబోయే కవులు అని, వారు సరళంగా, చక్కగా రాయగలిగితే ఎలాంటి సమాజం కావాలో అలాంటి సమాజాన్ని సృష్టించుకోవడం వారి చేతుల్లోనే ఉంది అని అన్నారు. అనంతరం కవులు ఎన్నవెల్లి రాజమౌళి, ఐత చంద్రయ్యలు కవితా పోటీల్లో పాల్గొన్న వారిలో ప్రథమ, ద్వితీయ బహుమతి పొందిన విద్యార్థులను ఘనంగా సన్మానం చేసి, ప్రశంసా పత్రం, నగదు బహుమతులు అందించారు. బాల సాహిత్యాన్ని ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి అమ్మనచంద్రారెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, కవులు, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల హక్కులకై పోరడతాం..

- అక్రెడిటేషన్‌లు తగ్గిస్తే ఊరుకునేది లేదు
- గజ్వేల్‌లో టీయూడబ్ల్యూజే జిల్లా సభ్యత్వ నమోదు
- టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ





నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

అక్రిడేషన్లు తగ్గిస్తే ఊరుకునేది లేదని, జర్నలిస్టుల సమస్యల కోసం నిరంతరం పోరాడుతామని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ అన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికీ ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయంలో జర్నలిస్టుల ఆరోగ్యం కొరకు రూ.35 కోట్ల సీఎంఆర్ఎఫ్ నిధులను కేటాయించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 10 వేల మంది జర్నలిస్టులకు శిక్షణ శిబిరాలతో వృత్తి నైపుణ్యాన్ని పెంచారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 12వేలు ఉన్న అక్రెడిటేషన్ కార్డులను 20 వేలకు పెంచారని పేర్కొన్నారు. దేశంలో డెస్క్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులను ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణనే అని అన్నారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ మాట్లాడుతూ సంస్థను నిర్మాణాత్మకంగా బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న రోజుల్లో జర్నలిస్టుల వ్యతిరేక చర్యలకు ఈ ప్రభుత్వం పాల్పడితే పోరాటం కోసం సిద్దమవ్వలని పిలుపునిచ్చారు. అనంతరం గజ్వేల్ నియోజకవర్గ టీయూడబ్లూజే కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా గరిదాస్ నవీన్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా బలరాజ్, కోశాధికారిగా రమేష్ లు ఎన్నిక కాగా, టెంజూ అధ్యక్షునిగా మీర్జా అహ్మద్ బేగ్, కార్యదర్శిగా సాయిబాబాలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర టీ డబ్ల్యూ ఉపాధ్యక్షులు హజారే, రాష్ట్ర కోశాధికారి యోగి తెంజు అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ రమణ, జర్నలిస్టులు కరుణాకర్, జహంగీర్, నరేష్, నాగరాజు, సుమారు 100 విలేకరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

- రూ.10 వేలు, మోటార్ సైకిల్ స్వాధీనం
- నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

మండల పరిధిలోని చింతమడక గ్రామ శివారులో కాశిరెడ్డి వెంకట్ రెడ్డి పౌల్ట్రీ ఫామ్ షెడ్‌లో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై శనివారం రాత్రి సిద్దిపేట టాస్క్ ఫోర్స్ , సిద్దిపేట రూరల్ పోలీసులు వెళ్లి రైడ్ చేసి ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.10వేలు. 6 మొబైల్ ఫోన్లు, 6 మోటార్ సైకిళ్ళు మోటార్ స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడిన వ్యక్తులు కుశ శ్రీనివాస్ ,పోచంపల్లి యాదగిరి, కాశిరెడ్డి వెంకట్ రెడ్డి, చైపాల దాసు, ఎర్రోళ్ల కనకయ్య , మహమ్మద్ బాబుమియా ఉన్నారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు సిద్దిపేట రూరల్ పోలీసులు మాట్లాడుతూ గ్రామాలలో పట్టణాలలో ఫామ్ హౌస్ లలో ఇళ్లల్లో పేకాట బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.



ఘనంగా టిపీసీసీ అధికార ప్రతినిధి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జగదేవపూర్

పీటీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు జన్మదిన వేడుకలను గజ్వేల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, తిగుల్ గ్రామ మాజీ సర్పంచ్ కప్పార భాను ప్రకాష్ రావు ఆధ్వర్యంలో జగదేవపూర్‌లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిత్యం ప్రజల కోసం పనిచేసే వ్యక్తి శ్రీకాంత్ రావు అని అన్నారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఆయన ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాందాపూర్ మాజీ, సర్పంచ్ బిక్షపతి, బీజీ వెంకటాపూర్ మాజీ సర్పంచ్ రమేష్, ఎక్స్ ఎంపీటీసీ బరిగి నర్సింలు, మండల పార్టీ ఉపాధ్యక్షులు పిట్టల నర్సింలు, సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బునారి రాజు, జగదేవపూర్ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసు, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-గజ్వేల్

పీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు జన్మదిన వేడుకలను ఆదివారం గజ్వేల్‌లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నాయకులు హాజరై జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గజ్వేల్ పట్టణంలో అంబేద్కర్కు, ఇందిరాగాంధీకి పూలమాలవేసి నివాళులర్పించారు. పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి కేకు కటింగ్ చేసి సంబరాలు నిర్వహిస్తున్నారు. అనంతరం శ్రీకాంతరావు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని అందులో భాగంగానే గజ్వేల్ అభివృద్ధి కూడా జరిపేందుకు తమ వంతు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గానికి నిరంతరంగా అందుబాటులో ఉంటి పార్టీ కార్యకర్తలకు ప్రజలకు సేవలు చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి నాయిని యాదగిరి, నాయకులు గోపాల్ రావు, శ్రీనివాస్ గుప్తా, మల్లారెడ్డి, మొనగారి రాజు, భాను ప్రకాష్ రావు,బాబా, మామిడి కృష్ణ, తదితరలు పాల్గొన్నారు.

కార్మికుల నెత్తురుతో పుట్టింది ఎర్రజెండా..

- సాగు చేయని భూములకు రైతు భరోసా ఇవ్వొద్దు
- ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి
- సర్వ శిక్ష ఉద్యోగుల డిమాండ్ న్యాయమైంది
- సిద్దిపేటలో సీపీఐ జాతీయ నాయకులు చాడా వెంకటరెడ్డి

నవతెలంగాణ-సిద్ది పేటఅర్బన్

ఎన్నో పోరాటాల ద్వారా కార్మికుల నెత్తురుతో ఎర్ర జెండా పుట్టిందని సీపీఐ శత జయంతి ఉత్సవాలు దేశవ్యాప్తంగా నిర్వహించనున్నట్లు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. సిద్దిపేటలో ఆదివారం నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో పాల్గొని ఆయన మాట్లాడుతూ 99 ఏండ్లుగా సీపీఐ ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని నిలబడిందని ఎన్నో నిరంతర ఉద్యమాలను నిర్వహించిందన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో సీపీఐ ఎంతో పోరాటం నిర్వహించిందన్నారు. మోడీ ప్రభుత్వం మతోన్మాదంతో ప్రజలను విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నం చేస్తూ ఉందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల కనుసైలలో పనిచేస్తుందని విమర్శించారు. సాగు చేయని భూములకు రైతు భరోసా ఇవ్వవద్దని ప్రభుత్వానికి సూచించారు. రెవెన్యూ శాఖను మొదట ప్రక్షాళన చేయాలని, గత ప్రభుత్వం ఇచ్చిన హక్కుదారు పాస్ బుక్ ఉన్న కూడా పేదల భూములను కబ్జాలు చేస్తున్నారని ఆరోపించారు. కొత్త రెవెన్యూ చట్టం ద్వారా అయినా రైతులకు మేలు జరగాలని రైతుల హక్కులను పక్కాగా తేల్చాలని అన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో అన్యాయం జరిగితే పోరాటం నిర్వహిస్తామన్నారు. గుట్టలకు కూడా పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. ప్రభుత్వ భూములను పేదలకు పంచాలని నిరుపేదలను గుర్తించి వారికి న్యాయం చేయాలని అన్నారు. సమగ్ర శిక్షా ఉద్యోగుల డిమాండ్ న్యాయమైందని ప్రభుత్వం స్పందించాలన్నారు. హమాలీ కార్మికుల డిమాండ్ పై జీవో విడుదల చేయాలని కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీకి ప్రజాసంఘాలే ప్రధాన పట్టుకొమ్మలన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో, అనుబంధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన పోరాటాలను గుర్తు చేశారు. ప్రజాసంఘాల నిర్మాణం చేయడం కోసం గ్రామస్థాయి నుండి మండల జిల్లా స్థాయిలో సభ్యత్వం కమిటీలను ఏర్పాటు చేయాలని కార్యకర్తలకు సూచించారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, నాయకులు గడిపే మల్లేష్ , కిష్టాపురం లక్ష్మణ్, కనుకుంట్ల శంకర్, గణేష్ ,అశోక్, వెంకటరెడ్డి, జనార్ధన్, మధు ,నరేష్, ప్రసన్న ,కుమార్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు భద్రతపై వాహనదారులకు అవగాహన



నవతెలంగాణ-మద్దూరు

జాతీయ రోడ్డు భద్రత మాసం సందర్భంగా మద్దూరు మండలంలోని లద్నూర్ గ్రామంలో మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్, ఆదేశాల మేరకు ఏఎస్ఐ విజయ్ కుమార్ ఆదివారం ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ మహేందర్, గ్రామస్తులు తదితరులున్నారు.



నవతెలంగాణ-తొగుట

రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనల పాటించాలని ఎస్ఐ రవి కాంత్ రావు వాహన దారులకు సూచించారు. ఆదివారం మండలంలోని తుక్కా పూర్ బస్టాండ్ వద్ద జాతీయ రోడ్డు భద్రత మాసో త్సవాల సందర్భంగా వాహనదారులకు, ప్రయా ణికులకు, ఆటో డ్రైవర్లకు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించారు. రోడుపై వెళ్ళేటప్పుడు రోడ్ నిబంధనలను అనుసరించి వాహనాలు నడుపాలను తెలిపారు. రోడ్లపై వాహనాలను నిలిపి తోటి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించవద్దన్నారు. నో పార్కింగ్ స్థలంలో వాహనాలు పార్కింగ్ చేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు ప్రయాణికులు తదితరులున్నారు.

ఉల్లాసంగా..ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-సిద్ధిపేట

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సిద్దిపేట నియోజకవర్గం ఇన్చార్జి దూది శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సిద్దిపేట హైస్కూల్ గ్రౌండ్‌లో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు ఉల్లాసంగా.. ఉత్సాహంగా కొనసాగాయి. రంగురంగుల ముగ్గులు ఆ ముగ్గులపై గొబ్బెమ్మలు, భోగిమంట , ఆ మంట చుట్టు నృత్యాలు అంతే ఓకే కుటుంబంగా ఆనందంగా సంప్రదాయ బద్ధంగా ముందస్తుగా సంక్రాంతిని ఆహ్వానించారు. గంగిరెద్దుల ఆటపాటలు ఆకట్టుకున్నాయి. పిండి వంటలు చేసి ప్రదర్శించారు. ముగ్గుల పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పండగ సంస్కృతి సంప్రదాయాలు నేటి తరానికి చూపెట్టడం కోసం ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాసంగరి వెంకట్, కార్యక్రమం నిర్వాహకులు కటకం మానస, బొమ్మగోని పద్మ, గరిపల్లి తులసి, జోగిపర్తి హారిక, బుక్క స్వప్న, మద్ది అనిత, కోమరవెల్లి కళ్యాణి, పిన్న శిరీష, రాధిక పాల్గొన్నారు.

